# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.16-09-2025 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,<br>విజయవాడ, తేది: 04-09-2025.

సెక్రటరీ i/c,<br>విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎజెండా</u>

1/157- ది.24-06-2025 మంగళవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/158- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/159- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్ -1 పరిధిలోని 45వ డివిజన్ నందు గల జోజి నగర్ చివరి నాలుగు రోడ్లు మరియు మిధిలా నగర్ మెయిన్ రోడ్డు ఎత్తు పెంచవలసినదిగా 45వ డివిజన్ కార్పోరేటర్ గారు కౌన్సిల్ నందు కోరియున్నారు (C.R. No.MC/2024-25/652, dt.25.03.2025).

కావున, అధికారుల అదేశాల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా, SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.61,12,000/-లు వచ్చియున్నది.

| Sl. No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 45వ డివిజన్ నందు గల జోజి నగర్ చివరి నాలుగు రోడ్లు మరియు మిధిలా నగర్ మెయిన్ రోడ్డు ఎత్తు పెంచుట గురించి.<br>రోడ్డు పొడవు: 433.00 mt. | 61.12 |
| | మొత్తము | 61.12 |

సదరు ఖర్చును అనగా రూ.61,12,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-106958/2025)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.142, తేది.24-06-2025 నందు వాయిదా వేయడమైనది)***

4/160- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పడవల రేవు రైవస్ కాలువ ఒడ్డున ఇంటేక్ వెల్ వద్ద 3 నెంబర్లు 425 HP వర్టికల్ టర్బైన్ పంప్ సెట్ లు, VFD ప్యానల్ లు, 950 KVA Transformer, ACB మరియు HT LBS లను 11 సం.ముల క్రితం ఏర్పాటు చేసినారు. ఈ ఇంటేక్ వెల్ గంగిరెద్దుల దిబ్బ కొండ వద్ద వున్న 46 MLD వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు ముడి నీటిని పంపింగ్ చేసి మొత్తం తూర్పు నియోజకవర్గానికి, ఎక్కువ భాగము కొండ ప్రాంతమునకు నీటి సరఫరా జరుగుచున్నది. ప్రస్తుతం చెప్పబడిన 3 పంపు సెట్లలో ఒకటి నీటిని చాలా తక్కువగా విడుదల చేస్తుంది. అలాగే నిరంతరాయం మరమ్మత్తులకు గురి అగుచున్నది. దీని వలన నీటి సరఫరా లో వేసవి కాలము మరియు యితర సమయంలో కూడా సమస్యలు వచ్చుచున్నవి. ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు, చీఫ్ ఇంజనీర్ వారు మరియు ఉన్నతాధికారుల తనిఖీ లో భాగముగా గుణదల వద్ద వున్న పడవల రేవు ఇంటేక్ వెల్ లో కొత్త మోటారు మరియు పంపు సెట్ ను వెంటనే మార్చాలని ఆదేశించియున్నారు.

దీనిపై ఉన్నతాధికారుల ఆదేశముల ప్రకారం గుణదల, పడవల రేవు వద్ద ఇంటేక్ వెల్ లో స్టాండ్ బై కోసం 355 KW / 476 HP స్క్విరెల్ కేజ్ ఇండక్షన్ మోటార్ తయారీ, డిజైన్ సరఫరా మరియు నిర్మాణం కోసం అన్ని పన్నులతో కలుపుకొని తయారు చేసిన అంచనాలు రూ.1,24,60,000/-లుగా వచ్చిన మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి వెచ్చించుటకు పరిపాలన అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.E4-106051/2025)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.148, తేది.24-06-2025 నందు వాయిదా వేయడమైనది)***

5/161- ప్రభుత్వ ఉత్తర్వుల Memo No.257485/K/2024, Dt.04-10-2024 నందు గౌ॥ ముఖ్య మంత్రి వర్యులు స్థానిక సంస్థల యందు పట్టణ పరిధిలో ఉన్నటువంటి రోడ్లు నిర్వహణ కొరకు Public Private విధానములో Hybrid Annuity పద్ధతి లో చేయుటకు ప్రతిపాదనలు తయారు చేయవలసినది గా ఆదేశించియున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి 17 మునిసిపల్ కార్పొరేషన్స్ నందు GVMC మరియు VMC ల యందు Pilot Project గా APUIAML (Andhra Pradesh Urban Infrastructure Asset Management Ltd.,) వారి Advisory Services వినియోగించుటకు అనుమతించియున్నారు.

తదుపరి APUIAML వారు Project Stake holder అయినటువంటి Banks, Market, NABARD etc., వారితో సంప్రదింపులు జరిపి ఈ క్రింది నగరపాలక సంస్థ విజయవాడలో ఉన్నటువంటి 19 నెం॥ రోడ్లను PPP విధానములో ప్రతిపాదించుటకు సూచించియున్నారు.

| S.No. | Circle | Name of the Road | Length in Km |
|---|---|---|---|
| 1 | I | BRP Road | 1.00 |
| 2 | I | Nehru road | 1.60 |
| 3 | I | KT road | 2.55 |
| 4 | I | Kummaripalem | 1.60 |
| 5 | I | Sitara Centre to CVR flyover | 1.52 |
| 6 | II | BRTS road | 3.30 |
| 7 | II | Sambamurthy road | 2.17 |
| 8 | II | Sobhanbabu Statue to Alankar Centre | 0.43 |
| 9 | II | GS Raju road | 0.75 |
| 10 | II | Sobhanbabu Statue to Meesalarajarao Bridge | 0.79 |
| 11 | III | HT lines road | 1.90 |
| 12 | III | Gurunanak Colony main road | 1.30 |
| 13 | III | Pinnamaneni Polyclinic Road | 1.04 |
| 14 | III | Tikkle Road (Sri Natarajan Guljari Road) | 0.50 |
| 15 | III | Siddarth Public School Road | 0.38 |
| 16 | III | As Ramarao Road (Jammi Centre to Siddarth Circle) | 0.34 |
| 17 | III | As Ramarao Road (Mother Terrisa Circle to Amma Kalyana Mandapam) | 0.65 |
| 18 | III | PVP Mall Road | 0.56 |
| 19 | III | Ramesh Hospital Road | 1.16 |
| | | **Total** | **23.54** |

మరియు ఈ క్రింది విధానములు సూచించియున్నారు:

**<u>Budget యొక్క scope</u>**

- BT Surface చేపట్టుట
- Footpath నూతనము గా లేక అభివృద్ధి
- Central Median - నూతనము గా లేక అభివృద్ధి
- కొత్త Drain నిర్మాణము మరియు నిర్వహణ
- Lighting – వీధి దీపములు
- Utility Duct
- Road Safety components
- Street furniture
- Parking మరియు vending spaces
- కూడలిల అభివృద్ధి

**<u>O&M చేయవలసిన వివరములు</u>**

- Drain cleaning
- Pot hole repair
- Landscaping నిర్వహణ
- వీధి దీపముల నిర్వహణ
- Road marking మరియు Painting
- Road safety components నిర్వహణ
- కూడలిల నిర్వహణ

**<u>Project విధివిధానములు</u>**

- DBFOT – HAM: Hybrid Annuity Model లో Design, Build, Finance Operate & Transfer.
- AP e-procurement విధానములో టెండరు పద్ధతిన చేపట్టుట
- ముందుగా తయారు చేయబడిన (Capex Cost) Project అంచనా విలువ, ప్రణాళికలు, Cross sections, BoQs మొదలగునవి RFP తయారు చేయుట.
- Bidders' participation మరియు Evaluation మరియు L1 Bidder ను Award చేయుట.
- Bidders ను Finalize చేసిన తరువాత ప్రతిపాదించబడిన రోడ్లను 12 నెలలలో పూర్తి చేయుట.
- పూర్తి అయిన పిదప 10 సంII నిర్వహణ చేయుట.
- O&M 10 సంII లలో నగరపాలక సంస్థ విజయవాడ అధికారుల సూచనల ప్రకారము అవసరమైనచో మరల రోడ్లు (Recarpeting) వేయుట.

**<u>Payment విధానము</u>** (భారత ప్రభుత్వములో పాటించు NHAI, Model Concession Agreement తరహాలో)

- Bid value పై 40% మొత్తము పని జరుగు 12 నెలలలో, 4 దఫాలుగా చెల్లించుటకు.
- మిగిలిన 60% మొత్తము 10 సంII O&M కాలములో సమాన విలువలో చెల్లించుటకు
- నగరపాలక సంస్థ విజయవాడ ఆధికారుల Assessment ప్రకారము, అవసరమైనచో Bidder recarpeting అదనపు ఖర్చుతో అప్పటి SSR రేట్లతో వేయవలసియుండును.
- పై పూర్తి విధివిధానములు పాటించుచూ నగరపాలక సంస్థ విజయవాడ నందు పైన తెలిపిన 19 రోడ్లను 23.54 కి.మీ Hybrid Annuity నందు చేపట్టుటకు Payment విధానము ఈ క్రింది విధముగా తయారు చేయబడినది.
  - ➢ 12 సంIIల పని జరుగు కాలములో చెల్లించవలసిన 40% Project Cost Rs.32.00 కోట్లతో 4 దఫాలలో చెల్లించవలెను.
  - ➢ O&M కాలము 10 సంవత్సరములలో, Average Annuity చెల్లింపుగా 10 – 12 కోట్ల చెల్లించవలసి ఉండును.

| S.No | Length (km) | Description | If on traditional route, Engineering Cost | | | | If on PPP-HAM, as per FM* (APUIAML) | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | During Construction period | During O&M period | Gross (4+5) | NPV | During Construction Period | During Concession Period | Gross (8+9) | NPV |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 23.11 | Capex | 68.57 | 0.00 | 68.57 | 68.57 | 32.03 | 73.83 | 105.86 | 80.97 |
| 2 | | O&M | | 28.79 | 28.79 | 16.61 | | 34.92 | 34.92 | 21.71 |
| 3 | | Recarpeting Cost | | 21.41 | 21.41 | 12.81 | | 21.41 | 21.41 | 12.81 |
| 4 | | PMC Cost @ 2.50% on Bid Project Cost | 1.71 | | 1.71 | 1.71 | 2.28 | | 2.28 | 2.28 |
| 5 | | IE Cost 8 Lakhs Per Month and Escalation Consider 10% each Year | 0.00 | | 0.00 | | | 5.60 | 5.60 | 3.28 |
| | | **Total** | **70.28** | **50.20** | **120.48** | **99.70** | **34.31** | **135.76** | **170.07** | **121.47** |
| *** Financial Model is prepared in line with GoI / NHAI Models.** | | | | | | | | | | |

పై ప్రతిపాదనలు గౌII కౌన్సిల్ వారికి వివరణ కొరకు మరియు Capex Cost Rs.32.00 కోట్లు మరియు 10 సంIIల కాలములో ఏడాదికి 12 కోట్లు O&M చెల్లించుటకు మరియు అంచనా మొత్తము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-109737/2025)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.152, తేది.24-06-2025 నందు వాయిదా వేయడమైనది)***

6/162- విజయవాడ నగరపాలక సంస్థ, Work Division-I, II & III లో పర్మినెంటు, టైమ్ స్కేలు / NMR సిబ్బంది, APCOS సిబ్బంది మొత్తము 457 మంది (i.e Male మరియు Female సిబ్బంది) పనిచేయుచున్నారు. వీరందరూ ప్రతి రోజూ మూడు షిఫ్టులలో పని చేయుచున్నారు. త్రాగు నీరు నగరంలో పలు ప్రాంతాలకు సరఫరా చేయు సిబ్బంది, పలు ప్రాంతాలలో డ్రైనేజి Manholes ను శుభ్రపరుచు సిబ్బంది, మరియు బూస్టర్ వద్ద సిబ్బంది పనిచేయుచున్నారు.

ఈ క్రమములో పలు కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ వర్కర్స్ యూనియన్లు మరియు నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయ్స్ అసోసియేషన్ల విన్నపము మేరకు సిబ్బంది పలు రకాల వస్త్రధారణతో విధులకు హాజరగుతున్నారు. కావున సిబ్బంది మొత్తానికి విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగిగా గుర్తించదగు విధముగా ఖాకీ కలర్ యూనిఫారము, చీరలు మరియు సిబ్బందికి పని సమయములో వారి యొక్క భద్రత కొరకు గ్లౌస్ లు, హెల్మెట్, రేడియం జాకెట్లు, చెప్పులు, బూట్లు, సోప్స్ ఇవ్వవలసిన అవసరం ఉందని తెలియజేసినారు.

కావున పై తెలిపిన విదముగా విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగిగా గుర్తించదగు విధముగా ఖాకీ కలర్ యూనిఫారము, చీరలు మరియు సిబ్బందికి పని సమయములో వారి యొక్క భద్రత కొరకు గ్లౌస్ లు, హెల్మెట్, రేడియం జాకెట్లు, చెప్పులు, బూట్లు, సోప్స్ మంజూరు చేయుటకు గాను అధికారుల ఆదేశములు మేరకు ప్రభుత్వ సంస్థల నుండి కొటేషన్ ను తీసుకొని అంచనాలను తయారుచేయడమైనది.

కావున, సదరు పైన పేర్కొనబడిన ఖాకీ కలర్ యూనిఫారము, చీరలు మరియు సిబ్బందికి పని సమయములో వారి యొక్క భద్రత కొరకు గ్లౌస్ లు, హెల్మెట్, రేడియం జాకెట్లు, చెప్పులు, బూట్లు, సోప్లు ప్రభుత్వ సంస్థల నుండి వారి యొక్క స్టాకు లభ్యతను అనుసరించి కొనుగోలు చేయుటకుగాను మరియు అందులకు అగు అంచనాలు సుమారుగా రూ.55.53 లక్షలు పరిపాలన ఆమోదము మరియు నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను, కౌన్సిల్ వారి అనుమతిని కోరుతూ తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు ఉంచడమైనది.
(ఆర్.సి.వి.1-109163 /2025)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.153, తేది.24-06-2025 నందు వాయిదా వేయడమైనది)***

7/163- విజయవాడ నగరపాలక సంస్థ, ప్రాజెక్ట్స్ మరియు హార్టికల్చర్ లో పర్మినెంటు, టైం స్కేలు / NMR సిబ్బంది, APCOS సిబ్బంది మొత్తము 440 మంది (i.e Male మరియు Female సిబ్బంది) పనిచేయుచున్నారు. వీరందరూ ప్రతి రోజూ మూడు షిఫ్టులలో పని చేయుచున్నారు. నగరంలో పలు ప్రాంతాలో గల DP's మరియు STP's లో పని చేయు సిబ్బంది, స్ట్రీట్ లైటింగ్ సిబ్బంది మరియు హార్టికల్చర్ అండ్ పార్క్స్ సెక్షన్ లో సిబ్బంది పనిచేయుచున్నారు.

ఈ క్రమములో పలు కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ వర్కర్స్ యూనియన్లు మరియు నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయ్స్ అసోసియేషన్ల విన్నపము మేరకు సిబ్బంది పలు రకాల వస్త్రధారణతో విధులకు హాజరగుతున్నారు. కావున సిబ్బంది మొత్తానికి విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగిగా గుర్తించదగు విధముగా ఖాకీ కలర్ యూనిఫారము, చీరలు మరియు సిబ్బందికి పని సమయములో వారి యొక్క భద్రత కొరకు గ్లౌస్ లు , హెల్మెట్, రేడియం జాకెట్లు, చెప్పులు, బూట్లు, సోప్స్ ఇవ్వవలసిన అవసరం ఉందని తెలియజేసినారు.

కావున పై తెలిపిన విధముగా విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగిగా గుర్తించదగు విధముగా ఖాకీ కలర్ యూనిఫారము, చీరలు మరియు సిబ్బందికి పని సమయములో వారి యొక్క భద్రత కొరకు గ్లౌస్ లు, హెల్మెట్, రేడియం జాకెట్లు, చెప్పులు, బూట్లు, సోప్స్ మంజూరు చేయుటకు గాను అధికారుల ఆదేశములు మేరకు ప్రభుత్వ సంస్థల నుండి కొటేషన్ ను తీసుకొని అంచనాలను తయారుచేయడమైనది.

కావున, సదరు పైన పేర్కొనబడిన ఖాకీ కలర్ యూనిఫారము, చీరలు మరియు సిబ్బందికి పని సమయములో వారి యొక్క భద్రత కొరకు గ్లౌస్ లు, హెల్మెట్, రేడియం జాకెట్లు, చెప్పులు, బూట్లు, సోప్స్ ప్రభుత్వ సంస్థల నుండి వారి యొక్క స్టాకు లభ్యతను అనుసరించి కొనుగోలు చేయుటకుగాను మరియు అందులకు అగు అంచనాలు షుమారుగా రూ.53.61 లక్షలు పరిపాలన ఆమోదము మరియు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను, కౌన్సిల్ వారి అనుమతిని కోరుతూ తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు ఉంచడమైనది.
(ఆర్.సి.వి.1-109162 /2025)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.154, తేది.24-06-2025 నందు వాయిదా వేయడమైనది)***

8/164- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లు, భవనాలు, ఉద్యానవనాలు & స్టేడియంలు మొదలైన వివిధ అభివృద్ధి పనులను ఒక క్రమ పద్ధతిన చేపట్టుటకు మరియు నగరానికి సంబంధించి నిర్వహించబోయే ప్రాజెక్టులకు ఎస్టిమేట్స్, డ్రాయింగ్స్, డిజైన్లు వాటితో పాటు ఎలివేషన్ డ్రాయింగ్స్ తయారు చేయుటకు గాను ఆసక్తి గల ఆర్కిటెక్ట్ లేదా కన్సల్టెన్సీ ఏజెన్సీ వారు పాల్గొనుటకు గౌరవ కమిషనరు వారి ఆదేశానుసారము రిక్వెస్ట్ ఫర్ ప్రపోసల్ “Preparation of Comprehensive Urban Rejuvenation Master Plan for Vijayawada City and Detailed DPR for Sanctioned Projects / Sub Projects” (RFP) ను tender notice No.6/VMC/CDB/2025-26, Dt.09.05.2025 (ID:810026) పిలవటం జరిగినది.

ఇందుకు గాను, ది: 23-05-2025న ఇద్దరు (2) కన్సల్టెన్సీ ఏజెన్సీలు పాల్గొనటం జరిగినది. వాటి టెక్నికల్ వివరములు క్రింది విధముగా చూపడమైనది.

| Sl. No. | Name of the Agency | Marks obtained as per technical evaluation | Responsive / Nonresponsive |
|---|---|---|---|
| 1 | M/s. Srivatsa, Vijayawada | 84.00 | Responsive |
| 2 | M/s. ALN Projects, Krishnapuram, Ananthapuram. | 77.54 | Responsive |

తదుపరి, ఉన్నత అధికారులు ఆదేశముల మేరకు కన్సల్టెన్సీ ఏజెన్సీల వారి ఫైనాన్సియల్ బిడ్ ను ది: 09-06-2025 న ఓపెన్ చేయడం జరిగినది. సదరు ఫైనాన్షియల్ బిడ్ వివరములు క్రింది విధంగా చూపడమైనది.

| S. No. | Name of the Agency | Quoted Amount (Rs.) Comprehensive Urban Rejuvenation Master Plan | Up to 5Cr | Upon 5cr | Rating |
|---|---|---|---|---|---|
| 1 | M/s. Srivatsa, Vijayawada. | ₹42,00,000.00 + GST | 1.65% on ECV plus GST | 1.47% on ECV plus GST | L-1 |
| 2 | M/s. ALN Projects, Ananthapuramu | ₹62,00,000.00 + GST | 1.75% on ECV plus GST | 1.5% on ECV plus GST | L-2 |

పై తెలుపబడిన ఇద్దరు (2) కన్సల్టెన్సీ ఏజెన్సీల వారి ఫైనాన్సియల్ బిడ్ లో M/s. Srivatsa, విజయవాడ వారు మిగిలిన కన్సల్టెన్సీ ఏజెన్సీ కంటే తక్కువ కోట్ చేయటం జరిగినది.

కావున, పై తెలుపబడిన పనుల యొక్క ఎస్టిమేట్స్, డ్రాయింగ్స్, డిజైన్స్ మరియు ఎలివేషన్ డ్రాయింగ్స్ తయారు చేయుటకు M/s. Srivatsa, విజయవాడ వారికి అప్పగించుటకు గాను మరియు సదరు ఖర్చును అనగా Estimate Contract విలువపై పని విలువ 5 కోట్ల వరకు 1.65% (GST అదనముగా) మరియు పని విలువ 5 కోట్ల మీద 1.47% (GST అదనముగా) చెల్లింపులు మునిసిపల్ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పరిపాలన మంజూరు కొరకు అంశమును గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.SE-120573/2024)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.156, తేది.24-06-2025 నందు వాయిదా వేయడమైనది)***

9/165- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కేసులు హై కోర్టు నందు వాదించుటకు గాను, శ్రీ యస్.వి.యస్.యస్. శివరామ్, అడ్వకేట్ గారిని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కు స్టాండింగ్ కౌన్సెల్ గా మూడు (3) సంవత్సరముల కాలము నియమించుచూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ. ఆర్ టి. నెం.209 లా (జి) డిపార్ట్మెంట్, తేది.17-06-2025 ను జారీచేసినారు.

స్టాండింగ్ కౌన్సెల్ గా ఛార్జ్ తీసుకొనిన నాటి నుండి మూడు (3) సంవత్సరములు లేక వారి సర్వీసు రద్దు పరచుట ఏది ముందు అయితే అప్పటి వరకు నియమించినారు. జి.ఓ.ఆర్.టి. నెం.17 లా(జి) డిపార్టుమెంటు, తేది.02-02-2022 ప్రకారము అడ్వకేట్ ఫీజులు చెల్లించవలసియున్నది.

జి.ఓ.ఆర్ టి. నెం.209 లా (జి) డిపార్ట్మెంట్, తేది.17-06-2025 గల ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.
(Rc.L3-110619/2025)

10/166- గౌII కమీషనరు మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, వడ్డేశ్వరం, ఆంధ్రప్రదేశ్ వారు తమ లేఖ 21030/281/2025-G1, Dt.06-05-2025 నందు విజయవాడ నగర పాలక సంస్థనకు Pothole & Road Repairing mobile machine మంజూరు కాబడి NCAP నిధుల నుండి సరఫరా చేయబడుననియు మరియు 5 సంII సంబంధించి Operation & Maintenance (2 సంII Defect liability + 3 సంII కాలము Maintenance) నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయవలసినదిగా తెలిపియున్నారు.

తదుపరి Engineer-in-Chief (PH), తాడేపల్లి వారు టెండరు ప్రక్రియ నందు M/s. Trans Metalite India Limited, New Delhi వారికి వర్క్ అవార్డ్ చేయుట జరిగినదనియు, ఈ క్రింది రెట్లు ఖరారు చేయడమైనదని లేఖ 93/AEO/T3/Pot Holes/2024, Dt.25-02-2025 నందు తెలిపియున్నారు.

పైన తెలిపిన టెండరును ఖరారు చేయుచు పైన తెలిపిన L1 బిడ్డర్ అయిన M/s. Trans Metalite India Limited, New Delhi వారికి ఈ క్రింద తెలిపిన రేట్లకు అనుగుణముగా Letter of Acceptance (LOA) ఇవ్వవలెను అని తెలిపియున్నారు.

| S.No. | Description of Work | Unit / Job | Offered Price by M/s Trans Metalite India Limited, New Delhi | Taxes @ 18% | Total Price per Equipment |
|---|---|---|---|---|---|
| 1 | Supply & Delivery of Infrared recycling Pothole & Road Repairing Mobile Machine for executing patch works wherever required within the limits of respective ULBs in Andhra Pradesh along with road patch works operation for a period of 5 years (Machine defect liability period 2 years) and Annual Maintenance of machine for a period of 3 years after DLP. | 1 No. | Rs.1,26,05,000/- | Rs.22,68,900/- | Rs.1,48,73,900/- |
| 2 | Operation of Infrared recycling Pothole & Road Repairing Mobile Machine for road patch works for a period of 5 years (The rate quoted is for the initial one year and shall be enhanced by 5% cumulative for every additional year. | Per one square meter | Rs.1,317.00 | Rs.237.00 | Rs.1,554.00 Per Sqm. |
| 3 | Annual Maintenance of Machine for period of 3 years after DLP. | Per machine per year | Rs.8,07,626/- | Rs.1,45,373/- | Rs.9,52,999/- per Machine / Year |

పైన తెలిపిన పట్టికయందు "Supply and Delivery of Infrared recycling Pothole & Road Repairing Mobile Machine కొనుగోలు నిమిత్తము రూ.1,48,37,900/- GST తో కలుపుకొని. NCAP నిధుల నుండి ఖర్చు చేయుటకు District Level Monitoring Committee ద్వారా అనుమతి పొందుట జరిగినది. మరియు 5 సంll కాలము Operation నందు Pothole పనికి పూర్తి చేయుటకు 1 Sqm నకు 1554/- (With GST) మరియు ప్రతి సంll కాలమునకు 5% పెంపుదలతో చెల్లించుటకు Annual Maintenance of Machine నిమిత్తము సంll నకు 9,52,999/- (Including GST) మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గౌరవ మేయర్ గారి ద్వారా ముందస్తూ అనుమతి పొందుట జరిగినది.

కావున సదరు చర్యను ర్యాటిపై కొరకు వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.
**(ఆర్.సి.V1-110611/2025)**

11/167- విజయవాడ నగరము నందలి కాలువల ఒడ్డున నివశించు వారిని మరియు రోడ్లను వెడల్పు చేయు సందర్భములో గృహములను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయముగా జక్కంపూడి కాలనీ (Y.V Rao Estate ఎదుట) నందు విజయవాడ నగరపాలక సంస్థ ఇళ్ళను నిర్మాణము చేసి సదరు నిర్వాసితులకు ఇళ్ళను కేటాయింపు చేసినది.

సదరు జక్కంపూడి కాలనీ, నిర్వాసితులకు నిర్మించి కేటాయింపు చేసిన ఇళ్ళు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోనికి రావు. సదరు ప్రాంతము జక్కంపూడి గ్రామపంచాయతి పరిధిలో ఉన్నది. కావున, అక్కడ పారిశుధ్య పనివారల పోస్టులు లేనందున అక్కడ కేటాయింపు చేసిన 5,500 గృహములలో సుమారుగా 20,500 మంది జనాభా నివశించుచున్నందున, సదరు గ్రామ వాసులు నివశించు ప్రదేశములో రోడ్లు ఊడ్చుట, పారిశుధ్య నిర్వహణ, ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించుట మొదలగు కార్యక్రమములను నిర్వహించుటకు పారిశుధ్య కార్మికులు అవసరమైనందున, అక్కడ ఉన్న జనాభా ప్రాతిపదికన మరియు రోడ్ల విస్తీర్ణమునకు అనుగుణముగా 40 మంది పారిశుధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రి మొత్తము 41 మంది పారిశుధ్య కార్మికులతో సేవా ధృక్పధముతో విజయవాడ నగరపాలక సంస్థ జక్కంపూడి కాలనీలో పారిశుధ్య పనులు e-procurement టెండర్లు ద్వారా కాంట్రాక్టు పద్ధతిపై గత 3 సంవత్సరములుగా నిర్వహించటం జరుగుతున్నది.

ఈ విషయములో కౌన్సిల్ వారు తీర్మానము నెం. MC/2024-2025/248/78, Dt.29-11-2024 ప్రకారము జక్కంపూడి కాలనీలో పారిశుధ్య పనులను ఒక సంవత్సర కాలముపాటు నిర్వహించుటకుగాను e-procurements టెండర్లు ప్రక్రియ ద్వారా కాంట్రాక్టు పద్ధతిపై ఒక్కొక్క కార్మికునకు ఒక నెలకు Rs.21,000/- + ESI 3.25% + 13 % EPF చెల్లించు పద్ధతిపై 41 మంది కార్మికులను నియమించు కొనుటకుగాను మరియు అందుకు అగు ఖర్చు Rs 1,03,74,361/- (సంవత్సరమునకు) నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు తీర్మానించియున్నారు. అందుపై e-procurement ద్వారా టెండర్లు పిలువగా M/s.Yashwanth Facility Services, Vijayawada, వారు తక్కువ ధర నమోదుచేసియున్నందున, సదరు ఏజెన్సి వారికి Rc.F2-110149/2024 ది.21-09-2024 ప్రకారము ఒక సంవత్సరము (అనగా ది 01-11-2024 నుండి 31-10-2025 వరకు) Letter Of Acceptance జారీ చేయడమైనది. సదరు ఏజెన్సి వారికి పారిశుధ్య పనుల నిర్వహణ నిమిత్తము ఇవ్వబడిన ఒక సంవత్సరపు కాలపరిమితి ది.31-10-2025 నాటికి ముగియనున్నది.

సహాయ వైద్య ఆరోగ్య అధికారి ది.12-08-2025న వారి రిమార్కులలో 2016-2017 సంవత్సరములో జక్కంపూడి కాలనీలో 5500 గృహములలో 20,500 మంది ప్రజలు నివాసమున్నారని ప్రస్తుతము జక్కంపూడి కాలనీలో 8032 గృహాలలో 30,400 ప్రజలు నివాసము ఉంటున్నారని కావున పెరిగిన జనాభా ప్రాతిపదికన పారిశుధ్య పనుల నిర్వహణకు 50 మంది పారిశుధ్య కార్మికుల అవసరము వున్నదనియు మరియు ప్రస్తుతము ఉన్న 41 మంది కార్మికులతో పాటు అదనముగా మరియొక 9 మంది కార్మికులను కలిపి మొత్తము 50 మంది కార్మికులను జక్కంపూడి కాలనీలో రోజువారీ పారిశుధ్య నిర్వహణకు కేటాయించవలసిందిగా కోరియున్నారు.

గవర్నమెంట్ వారు ఉత్తర్వులు G.O.Ms.No.36, MA & UD (D) Department, Dt: 01-03-2024 నందు పారిశుధ్య కార్మికులకు నెలసరి వేతనములను Rs 15,000/-ల నుండి Rs.21,000/-లకు పెంపుదలచేసి ది.01-03-2024 నుండి అమలుపరచవలసినదిగా ఆదేశములను జారీ చేసియున్నారు.

కావున ది.01-11-2025 నుండి ది.31-10-2026 గల ఒక సంవత్సర కాలమునకు జక్కంపూడి కాలనీ లో 50 మంది పారిశుధ్య కార్మికులతో పారిశుధ్య పనులు నిర్వహించుటకు గాను మరియు ఒక్కొక్కరికి నెలకు వేతనముగా Rs.21,000/- + ESI @ 3.25 % + EPF @ 13% చొప్పున (Rs 24,683/- per individual per month) మరియు కాంట్రాక్టరు కమిషన్ 5% ప్రోవిజన్ ప్రకారము 50 మందికి ఒక నెలకు అయ్యే వ్యయము రూ. Rs 12,34,150/- లు చొప్పున మరియు ఒక సంవత్సర కాలమునకు అగు వ్యయము మొత్తము రూ.1,48,09,800/-లను e-procurements టెండర్ల ప్రక్రియ ద్వారా టెండర్లు ఆహ్వానించి కాంట్రాక్టు పద్ధతిపై జక్కంపూడి కాలనీ లో 50 మంది పారిశుధ్య కార్మికులతో పారిశుధ్య పనులను తక్కువ ధర నమోదు చేసిన కాంట్రాక్టర్ వారి ద్వారా నిర్వహణ చేయుటకుగాను మరియు అందుకు అగు వ్యయము రూ. Rs 1,48,09,800/- లను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకుగాను కౌన్సిల్ వారిని ముందస్తు అనుమతి కోరుచున్న ఈ ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc F2-114067/2025)

12/168- నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (NSKFDC) వారు సఫాయి కర్మచారీల యొక్క జీవన విధానములో మార్పు తీసుకు రావడముతో పాటు వారు వారి కుటుంబాలు ఆర్ధికముగా స్థిరపడుటకు మరియు శానిటేషన్ విధానములో మెకనైజేషన్ ద్వారా యంత్రముల ఉపయోగముతో సులభమైన పద్ధతిలో తక్కువ సమయములో యంత్రముల ద్వారా శానిటేషన్ పనులు చేపట్టుట వలన మాన్యువల్ స్కావెంజింగ్ అరికట్టుటతో పాటుగా వారి ఆర్ధిక అభివృద్ధికిగాను సబ్సిడీ పద్ధతిపై శానిటేషన్ వాహనములను SUY పథకము ద్వారా సరఫరా చేయుటకు అవకాశము ఉన్నదని తెలియజేసిన దరిమిల కార్పోరేషన్ వారు శానిటేషన్ నిర్వహణకు 8 ట్రాక్టర్లు, 5 పెద్ద టిప్పర్లు మరియు 3 (8 KL) గల్పర్లు మొత్తము 16 వాహనములు అవసరమని తెలియటమైనది. ఆ తదుపరి సఫాయి కర్మచారి సంస్థ వారు విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న సఫాయి కర్మచారిలకు మరియు వారి కుటుంబ సభ్యులకు లోన్ మేళ నిర్వహించి ఆసక్తి గల వారి వద్ద నుండి అప్లికేషన్లను

తీసుకుని, వాటిని పరిశీలన చేసి అర్హత కలిగిన వారిని నోడల్ ఆఫీసరు అయిన ప్రధాన వైద్యాధికారి వారు వర్క్ ఎష్యూరెన్స్ లెటర్లు మరియు ఎంప్లాయి సర్టిఫికేట్ జారీ చేస్తూ సదరు అప్లికేషన్లు అన్నియు బ్యాంకు వారికి NSKFDC - SUY పథకము ద్వారా లోను మంజూరు నిమిత్తము మరియు సబ్సిడీ పై వాహనములు కొనుగోలు చేయుటకు పంపించుట జరిగినది. ఆ తదుపరి బ్యాంకు వారు సదరు అప్లికేషన్స్ లో అర్హత కలిగిన 25 బెనిఫిషరిలు (ఒక్క పెద్ద టిప్పరుకు ఐదుగురు బెనిఫిషరీలు చొప్పున) మొత్తము 5 పెద్ద టిప్పర్లకు సంబంధించి సబ్సిడీ మంజూరు చేసిన సదరు 25 మంది బెనిఫిషరీల పేర్ల జాబితాను ఇందుతో పాటుగా జతచేయడమైనది.

ఆ తదుపరి 5 పెద్ద టిప్పర్లకు సంబంధించి మొత్తము 25 మంది బెనిఫిషరిలు ఈ క్రింది షరతులకు లోబడి సదరు 5 పెద్ద టిప్పర్లను అద్దె ప్రాతిపదికన 7 సంవత్సరముల పాటు వినియోగించుకొనుటకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి అంగీకారము తెలిపియున్నారు.

**<u>షరతులు:</u>**

1. సదరు 5 పెద్ద టిప్పర్ల యొక్క లీజు గడువు కాలము ఏడు (7) సంవత్సరముల కాలము వరకు అనగా ది.21-08-2025 నుండి ది.20-08-2032 దినము వరకు అమలులో ఉంటుంది. ఎలాంటి పరిస్థితులలోను ఏడు (07) సంవత్సరములలో కార్పొరేషను వారు కొత్త వాహనాలు కొనుగోలు చేసిన, బాడుగుకు పెట్టుకున్న కూడా వీరికి ఏడు సంవత్సరముల పాటు కార్పొరేషన్ వారు బాడుగ కట్టవలెను.
2. సదరు పెద్ద టిప్పర్లు ఒక్కదానికి లీజు అక్షరముల ఒక నెలకు రూ.1,09,621/- (అక్షరములా One Lakh Nine Thousand Six Hundred Twenty One) చొప్పున ప్రతి నెల లీజు మొత్తము మనలో 2వ వారు ఇందులో 1వ వారికి చెందిన **(వాహన యజమాని బ్యాంకు ఖాతా నకు)** కు చెల్లించవలెయును.
3. సదరు పెద్ద టిప్పర్ల పై మనలో 1వవారు లోను పొందివున్నారు కనుక **(వాహన యజమాని)** బ్యాంకు ఖాతా కు విజయవాడ వారికి 2 వ పార్టీ వారు చెల్లించుటకు ఒప్పందము జరిగినది.
4. 2వ పార్టీ వారు 1వ పార్టీ వారికి ప్రతినెల చెల్లించవలసిన అద్దెను 10వ తారీఖులోపు పై తెలపబడిన బ్యాంకు ఖాతాకు చెల్లించవలెను.
5. సదరు పెద్ద టిప్పర్ల తేదీ 21-08-2025 నుండి డీజిల్, maintenance ఛార్జీలు, వెహికల్ రిపేర్లు, ఇన్సూరెన్సు, పొల్యూషన్ మరియు వెహికల్ ఫిట్-నెస్ వగైరాలు మనలో 2వ వారు భరాయించవలయును. సదరు పెద్ద టిప్పర్లను మనలో 2వ వారు సొంతంగా నడుపుకోవలసినదేగాని ఇతరులకు సబ్-లీజు వగైరా పరాధీనములు చేయుటకు మనలో 2వ వారికి ఎలాంటి హక్కులేదు.
6. సదరు పెద్ద టిప్పర్ల కు సంబంధించిన గడువు కాలము లోపల ఏవైనా కేసులు వగైరాలు వున్నయెడల అట్టివాటికి మనలో 2వ వారు బాధ్యత వహించవలసినది. మనలో 1వ వారికి ఎలాంటి సంబంధములేదు. ఇది మనసమ్మతిన వ్రాసుకున్న పెద్ద టిప్పర్ల లీజు అగ్రిమెంట్.
7. సదరు పెద్ద టిప్పర్ల కు లీజు మొత్తము ప్రతి మూడు సంవత్సరములకు 10% పెంచుటకు 2వ వారు సమ్మతించియున్నారు.
8. లీజు కాలము పూర్తి అయిన తరువాత ఇరుపార్టీల వారి అంగీకారముతో మరలా రెన్యూవల్ చేయించుకోవచ్చు లేదా 2 వ పార్టీ వారు ముగించవచ్చు. (Note: 1వ పార్టీ- అనగా వాహన యజమాని (బెనిఫిషరి) , 2వ పార్టీ- అనగా (కమీషనర్ నగరపాలక సంస్థ లీజుదారుడు)

కావున సదరు 5 పెద్ద టిప్పర్లను ముందుగా ది:21-08-2025 నుండి ది:20-02-2028 వరకు 2 1/2 సంవత్సరముల కాలము పాటు అద్దె ప్రాతిపదికపై తీసుకొనుటకు గాను మరియు వాటికి అగు ఖర్చు ఒక టిప్పరుకు రూ 1,22,376/- (అద్దె రూ 1,09,621/- + ఇన్సురెన్సు, ఫిట్నెస్ రూ.12,755/-) చొప్పున, 5 పెద్ద టిప్పర్లకు నెలకు రూ.6,11,880/- సంవత్సరమునకు రూ.73,42,560/- మరియు 2 1/2 సంవత్సరములకు రూ.1,83,56,400/- చొప్పున మంజూరు చేయుటకుగాను మరియు సదరు చెల్లింపులు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను ఈ విషయమై గౌరవ కౌన్సిల్ వారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫై చేయవలసినదిగా గౌరవ కౌన్సిల్ వారిని కోరటమైనది.

(F15-111155 - 1/2025)

13/169- నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (NSKFDC) వారు సఫాయి కర్మచారీల యొక్క జీవన విధానములో మార్పు తీసుకు రావడముతో పాటు వారు వారి కుటుంభాలు ఆర్ధికముగా స్థిరపడుటకు మరియు శానిటేషన్ విధానములో మెకనైజేషన్ ద్వారా యంత్రముల ఉపయోగముతో సులభమైన పద్ధతిలో తక్కువ సమయములో యంత్రముల ద్వారా శానిటేషన్ పనులు చేపట్టుట వలన మాన్యువల్ స్కావెంజింగ్ అరికట్టుటతో పాటుగా వారి ఆర్ధిక అబివృద్ధికిగాను సబ్సిడీ పద్ధతిపై శానిటేషన్ వాహనములను SUY పథకము ద్వారా సరఫరా చేయుటకు అవకాశము ఉన్నదని తెలియజేసిన దరిమిలా కార్పోరేషన్ వారు శానిటేషన్ నిర్వహణకు 8 ట్రాక్టర్లు, 5 పెద్ద టిప్పర్లు మరియు 3 (8 KL) గల్పర్లు మొత్తము 16 వాహనములు అవసరమని తెలియటమైనది. ఆ తదుపరి సఫాయి కర్మచారి సంస్థ వారు విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న సఫాయి కర్మచారిలకు మరియు వారి కుటుంబ సభ్యులకు లోన్ మేళ నిర్వహించి ఆసక్తి గల వారి వద్ద నుండి అప్లికేషన్లను తీసుకుని, వాటిని పరిశీలన చేసి అర్హత కలిగిన వారిని నోడల్ ఆఫీసరు అయిన ప్రధాన వైద్యాధికారి వారు వర్క్ ఎష్యూరెన్స్ లెటర్లు మరియు ఎంప్లాయి సర్టిఫికేట్ జారీ చేస్తూ సదరు అప్లికేషన్లు అన్నియు బ్యాంకు వారికి NSKFDC - SUY పథకము ద్వారా లోను మంజూరు నిమిత్తము మరియు సబ్సిడీ పై వాహనములు కొనుగోలు చేయుటకు పంపించుట జరిగినది. ఆ తదుపరి బ్యాంకు వారు సదరు అప్లికేషన్స్ లో అర్హత కలిగిన 16 బెనిఫిషరిలు (ఒక్క ట్రాక్టరు కు ఇద్దరు బెనిఫిషరీలు చొప్పున) మొత్తము 8 ట్రాక్టర్లకు సంబంధించి సబ్సిడీ మంజూరు చేసిన సదరు 16 మంది బెనిఫిషరీలు పేర్ల జాబితాను ఇందుతో పాటుగా జతచేయడమైనది.

ఆ తదుపరి 8 ట్రాక్టర్లకు సంబంధించి మొత్తము 16 మంది బెనిఫిషరీలు ఈ క్రింది షరతులకు లోబడి సదరు 8 ట్రాక్టర్లను అద్దె ప్రాతిపదికన 7 సంవత్సరముల పాటు వినియోగించుకొనుటకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి అంగీకారము తెలిపియున్నారు.

**షరతులు:**

1. సదరు 8 ట్రాక్టర్ల యొక్క లీజు గడువు కాలము ఏడు (7) సంవత్సరముల కాలము వరకు అనగా ది.21-08-2025 నుండి ది.20-08-2032 దినము వరకు అమలులో ఉంటుంది. ఎలాంటి పరిస్థితులలోను ఏడు (07) సంవత్సరములలో కార్పొరేషను వారు కొత్త వాహనాలు కొనుగోలు చేసిన, బాడుగుకు పెట్టుకున్న కూడా వీరికి ఏడు సంవత్సరముల పాటు కార్పొరేషన్ వారు బాడుగ కట్టవలెను.
2. సదరు ట్రాక్టర్ ఒక్కదానికి లీజు మొత్తము అక్షరముల ఒక నెలకు రూ.31,887/- (అక్షరములా Thirty One Thousand Eight Hundred Eighty Seven Only) చొప్పున ప్రతి నెల లీజు మొత్తమును మనలో 2వ వారు ఇందులో 1వ వారికి చెందిన **(వాహన యజమాని బ్యాంకు ఖాతా నకు)** కు చెల్లించవలెయును.
3. సదరు ట్రాక్టర్ మనలో 1వవారు లోను పొందివున్నారు కనుక **(వాహన యజమాని బ్యాంకు ఖాతా నకు)** విజయవాడ వారికి 2వ పార్టీ వారు చెల్లించుటకు ఒప్పందము జరిగినది.
4. 2వ పార్టీ వారు 1వ పార్టీ వారికి ప్రతినెల చెల్లించవలసిన అద్దెను 10వ తారీఖులోపు పై తెలపబడిన బ్యాంకు ఖాతానకు చెల్లించవలెను.
5. సదరు ట్రాక్టర్ తేదీ. 21-08-2025 నుండి డీజిల్, maintenance ఛార్జీలు, వెహికల్ రిపేర్లు, ఇన్సూరెన్సు, పొల్యూషన్ మరియు వెహికల్ ఫిట్-నెస్ వగైరాలు మనలో 2వ వారు భరాయించవలయును. సదరు ట్రాక్టర్ ను మనలో 2వ వారు సొంతంగా నడుపుకోవలసినదేగాని ఇతరులకు సబ్-లీజు వగైరా పరాధీనములు చేయుటకు 2వ వారికి ఎలాంటి హక్కులేదు.

6. సదరు ట్రాక్టర్ కు సంబంధించిన గడువు కాలము లోపల ఏవైనా కేసులు వగైరాలు వున్నయెడల అట్టివాటికి మనలో 2వ వారు బాధ్యత వహించవలసినది. మనలో 1వ వారికి ఎలాంటి సంబంధములేదు. ఇది మనసమ్మతిన వ్రాసుకున్న ట్రాక్టర్ లీజు అగ్రీమెంట్.
7. సదరు ట్రాక్టర్ కు లీజు మొత్తము ప్రతి మూడు సంవత్సరములకు 10% పెంచుటకు 2వ వారు సమ్మతించియున్నారు.
8. లీజు కాలము పూర్తి అయిన తరువాత ఇరుపార్టీల వారి అంగీకారముతో మరలా రెన్యూవల్ చేయించుకోవచ్చు లేదా 2వ పార్టీ వారు ముగించవచ్చు. (Note: 1వ పార్టీ- అనగా వాహన యజమాని (బెనిఫిషరి), 2వ పార్టీ- అనగా (కమీషనర్ నగరపాలక సంస్థ లీజుదారుడు)

కావున సదరు 8 ట్రాక్టర్లను ముందుగా ది:21-08-2025 నుండి ది:20-08-2028 వరకు 3 సంవత్సరముల కాలము పాటు అద్దె ప్రాతిపదికపై తీసుకొనుటకు గాను మరియు వాటికి అగు ఖర్చు ఒక ట్రాక్టరుకు రూ.32,887/- (అద్దె రూ.31,887/- + ఇన్సురెన్సు, ఫిట్నెస్ రూ.1,000/-) చొప్పున 8 ట్రాక్టర్లకు నెలకు రూ.2,63,096/- సంవత్సరమునకు రూ.31,57,152/- మరియు 3 సంవత్సరములకు రూ.94,71,456/- చొప్పున మంజూరు చేయుటకుగాను మరియు సదరు చెల్లింపులు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను ఈ విషయమై గౌరవ కౌన్సిల్ వారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫై చేయవలసినదిగా గౌరవ కౌన్సిల్ వారిని కోరటమైనది.
(F15-111155 - 2/2025)

14/170- నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (NSKFDC) వారు సఫాయి కర్మచారీల యొక్క జీవన విధానములో మార్పు తీసుకు రావడముతో పాటు వారు వారి కుటుంబాలు ఆర్ధికముగా స్థిరపడుటకు మరియు శానిటేషన్ విధానములో మెకనైజేషన్ ద్వారా యంత్రముల ఉపయోగముతో సులభమైన పద్ధతిలో తక్కువ సమయములో యంత్రముల ద్వారా శానిటేషన్ పనులు చేపట్టుట వలన మాన్యువల్ స్కావెంజింగ్ అరికట్టుటతో పాటుగా వారి ఆర్థిక అబివృద్ధికిగాను సబ్సిడీ పద్ధతిపై శానిటేషన్ వాహనములను SUY పథకము ద్వారా సరఫరా చేయుటకు అవకాశము ఉన్నదని తెలియజేసిన దరిమిల కార్పోరేషన్ వారు శానిటేషన్ నిర్వహణకు 8 ట్రాక్టర్లు, 5 పెద్ద టిప్పర్లు మరియు 3 (8 KL) గల్పర్లు మొత్తము 16 వాహనములు అవసరమని తెలియటమైనది. ఆ తదుపరి సఫాయి కర్మచారి సంస్థ వారు విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న సఫాయి కర్మచారిలకు మరియు వారి కుటుంబ సభ్యులకు లోన్ మేళ నిర్వహించి ఆసక్తి గల వారి వద్ద నుండి అప్లికేషన్లను తీసుకుని, వాటిని పరిశీలన చేసి అర్హత కలిగిన వారిని నోడల్ ఆఫీసరు అయిన ప్రధాన వైద్యాధికారి వారు వర్క్ ఎష్యూరెన్స్ లెటర్లు మరియు ఎంప్లాయి సర్టిఫికేట్ జారీ చేస్తూ సదరు అప్లికేషన్లు అన్నియు బ్యాంకు వారికి NSKFDC - SUY పథకము ద్వారా లోను మంజూరు నిమిత్తము మరియు సబ్సిడీ పై వాహనములు కొనుగోలు చేయుటకు పంపించుట జరిగినది. ఆ తదుపరి బ్యాంకు వారు సదరు అప్లికేషన్స్ లో అర్హత కలిగిన 15 బెనిఫిషరిలు (ఒక్క గల్పర్లు కు 5గురు బెనిఫిషరీలు చొప్పున) మొత్తము 3 (8KL) గల్పర్లు కు సంబంధించి సబ్సిడీ మంజూరు చేసిన సదరు 15 మంది బెనిఫిషరిలు పేర్ల జాబితాను ఇందుతో పాటుగా జతచేయడమైనది.

ఆ తదుపరి 3 (8KL) గల్పర్లకు సంబంధించి మొత్తము 15 మంది బెనిఫిషరిలు ఈ క్రింది షరతులకు లోబడి సదరు 3 (8KL) గల్పర్లు అద్దె ప్రాతిపదికన 7 సంవత్సరముల పాటు వినియోగించుకొనుటకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి అంగీకారము తెలిపియున్నారు.

**షరతులు:**

1. సదరు 3 8KL గల్వర్లకు యొక్క లీజు గడువు కాలము ఏడు (7) సంవత్సరముల కాలము వరకు అనగా ది.21-08-2025 నుండి ది.20-08-2032 దినము వరకు అమలులో ఉంటుంది. ఎలాంటి పరిస్థితులలో ఏడు (07) సంవత్సరములలో కార్పొరేషను వారు కొత్త వాహనాలు కొనుగోలు చేసిన, బాడుగుకు పెట్టుకున్న కూడా వీరికి ఏడు సంవత్సరముల పాటు కార్పొరేషన్ వారు బాడుగ కట్టవలెను.
2. సదరు 8KL గల్వర్లకు ఒక్కదానికి లీజు అక్షరములా ఒక నెలకు రూ. 1,08,171/- (అక్షరములా One Lakh Eight Thousand One Hundred Seventy One Only) చొప్పున ప్రతి నెల లీజు మనలో 2వ వారు ఇందులో 1వ వారికి చెందిన **(వాహన యజమాని)** బ్యాంకు ఖాతా నకు కు చెల్లించవలెయును.
3. సదరు 8KL గల్వర్లకు మనలో 1వవారు లోను పొందివున్నారు కనుక **(వాహన యజమాని బ్యాంకు)** వారి ఖాతా నకు విజయవాడ వారికి 2 వ పార్టీ వారు చెల్లించుటకు ఒప్పందము జరిగినది.
4. 2వ పార్టీ వారు 1వ పార్టీ వారికి ప్రతినెల చెల్లించవలసిన అద్దెను 10 వ తారీఖులోపు పై తెలపబడిన బ్యాంకు ఖాతానకు చెల్లించవలెను.
5. సదరు 8KL గల్వర్లకు తేదీ.21-08-2025 నుండి డీజిల్, మైంటెనెన్స్ ఛార్జీలు, వెహికల్ రిపేర్లు, ఇన్సూరెన్సు, పొల్యూషన్ మరియు వెహికల్ ఫిట్-నెస్ వగైరాలు మనలో 2వ వారు భరాయించవలయును. సదరు 8KL గల్వర్లకు మనలో 2వ వారు సొంతంగా నడుపుకోవలసినదేగాని ఇతరులకు సబ్-లీజు వగైరా పరాధీనములు చేయుటకు 2వ వవారికి ఎలాంటి హక్కులేదు.
6. సదరు 8KL గల్వర్లకు సంబంధించిన గడువు కాలము లోపల ఏవైనా కేసులు వగైరాలు వున్నయెడల అట్టివాటికి మనలో 2వ వారు బాధ్యత వహించవలసినది. మనలో 1వ వారికి ఎలాంటి సంబంధములేదు. ఇది మనసమ్మతిన వ్రాసుకున్న ట్రాక్టర్ లీజు అగ్రిమెంట్.
7. సదరు 8KL గల్వర్లకు లీజు మొత్తము ప్రతి మూడు సంవత్సరములకు 10% పెంచుటకు 2వ వారు సమ్మతించియున్నారు.
8. లీజు కాలము పూర్తి అయిన తరువాత ఇరుపార్టీల వారి అంగీకారముతో మరలా రెన్యూవల్ చేయించుకోవచ్చు లేదా 2 వ పార్టీ వారు ముగించవచ్చు. ( Note: 1వ పార్టీ- అనగా వాహన యజమాని (బెనిఫిషరి) , 2వ పార్టీ- అనగా (కమీషనర్ నగరపాలక సంస్థ లీజుదారుడు)

కావున సదరు 3 (8KL) గల్వర్లను ముందుగా ది:21-08-2025 నుండి ది:20-08-2028 వరకు 3 సంవత్సరముల కాలము పాటు అద్దె ప్రాతిపదికపై తీసుకొనుటకు గాను మరియు వాటికి అగు ఖర్చు ఒక గల్వరుకు రూ.1,17,171/- (అద్దె రూ 1,08,171/- + ఇన్సురెన్సు, ఫిట్నెస్ రూ 9,000/-) చొప్పున 3 గల్వర్లకు నెలకు రూ.3,51,513/- సంవత్సరమునకు రూ.42,18,156/- మరియు 3 సంవత్సరములకు రూ.1,26,54,468/- చొప్పున మంజూరు చేయుటకుగాను మరియు సదరు చెల్లింపులు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను ఈ విషయమై గౌరవ కౌన్సిల్ వారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫై చేయవలసినదిగా గౌరవ కౌన్సిల్ వారిని కోరటమైనది.
(F15-111155 - 3/2025)

15/171- విజయవాడ నగరపాలక సంస్థలోని ఉద్యానవన విభాగము నందు 239 మంది గార్డెనర్లు (APCOS) కౌన్సిల్ తీర్మానము నెం.MC/2025-2026/128, తేది.24-06-2025 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము, విజయవాడ నగర పాలక సంస్థ యందు 239 మంది గార్డెనర్లు (APCOS) ఉద్యానవన విభాగము నందు విధులు నిర్వహించుచున్నారు. ప్రస్తుతము జి.ఓ.యం.యస్.నెం.7 ఫైనాన్సు (HR.I-Plg.&Policy) డిపార్టుమెంటు, తేది:17-01-2022 ప్రకారము క్యాటగిరి-III లోని గార్డెనర్లు (APCOS) లకు రూ.15,000/-లు ది:01-01-2022 నుండి మంజూరు కాబడి చెల్లించుట జరుగుచున్నది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.128, తేది. 24-06-2025 ప్రకారము క్యాటగిరి-III లోని గార్డెనర్లు (APCOS) నెలకు రూ.15,000/-లు చొప్పున 2025-26 సంవత్సరమునకు

చెల్లించుటకు అందుకు అగు వ్యయము Rs.5,10,00,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ చెల్లించుటకు అనుమతి మంజూరు చేయడమైది.

జి.ఓ.యం.యస్.నెం.124 MA&UD(D) డిపార్టుమెంటు, తేది:21-07-2025 ప్రకారము గవర్నమెంట్ వారు క్యాటగిరి-III లో ఉన్న గార్డెనర్ (APCOS) లకు రూ.15,000/-లు నుండి రూ.18,500/-లకు ది:21-07-2025 నుండి వేతనములు పెంపుదల చేయుటకు ఉత్తర్వులు జారీచేసియున్నారు. సదరు జి.ఓ.యం.యస్.నెం.124 MA&UD(D) డిపార్టుమెంటు, తేది:21-07-2025 ప్రకారము పెరిగిన జీతముల మధ్య తేడా రూ.3,500/-ల చొప్పున 239 మంది గార్డెనర్లు (APCOS)కు రూ.77,79,450/- లు (E.S.I & E.P.F) కలిపి చెల్లించవలసి ఉంది.

అందుపై, ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ నిబందనల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ నందు క్యాటగిరి-III క్రింద పని చేయుచున్న 239 గార్డెనర్లు (APCOS) కాలము పై ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.124 MA&UD(D) డిపార్టుమెంటు, తేది:21-07-2025 ప్రకారము ఈ క్రింది విధముగా చెల్లించవలసియున్నది. అందుకు తగిన వ్యయము ఈ క్రింద చూపబడినది.

| Sl. No. | Designation / Strength | Category | Existing Remuneration (Rs.) | Enhance Remuneration (Rs.) | Difference Remuneration (Rs.) |
|---|---|---|---|---|---|
| 1 | Gardener(239) | III | 15,000/- | 18,500/- | 3,500/- |
| A) Total Gross Amount | | | 239 X 15,000/- = Rs.35,85,000/- 35,85,000 X 12 Months = Rs. 4,30,20,000/- | 239 X 18,500/- = Rs.44,21,500/- 44,21,500 X 12 Months = Rs. 5,30,58,000/- | 239 X 3,500/- = Rs.8,36,500/- 8,36,500 X 8 Months = Rs. 66,92,000/- |
| B) Add employer share for E.S.I @ 3.25% | | | 4,30,20,000 X 3.25% = 13,98,150/- | 5,30,58,000 X 3.25% = 17,24,385/- | 66,92,000 X 3.25% = 2,17,490/- |
| C) Add employer share for E.P.F @ 13% | | | 4,30,20,000 X 13% = 55,92,600/- | 5,30,58,000 X 13% = 68,97,540/- | 66,92,000 X 13% = 8,69,960/- |
| D) Grand Total (A + B + C = D) | | | Rs. 5,00,10,750/- | Rs. 6,16,79,925/- | Rs. 77,79,450/- |
| Extra Reserve Amount | | | Rs. 9,89,250/- | Rs. 13,20,075/- | - |
| Grand Total | | | Rs. 5,10,00,000/- as per the CR No.MC/2025-2026/128, Dt.24-06-2025 | Rs. 6,30,00,000/- | Rs. 77,79,450/- (To be Paid) |

కావున, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు పెంచిన వేతనము క్యాటగిరి-III లో ఉన్న 239 గార్డెనర్లు (APCOS) ఒక్కొక్కరికి ప్రస్తుతం చెల్లించుచున్న రూ. 15000/- లకు మంజూరు చేసిన క్రొత్త జీతము రూ.18,500/- ల మధ్య తేడా రూ.3,500/-లు చొప్పున చెల్లించుటకు, అందులకు 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అదనముగా అగు వ్యయము రూ.77,79,450/-లు చొప్పున చెల్లించుటకును పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు, సదరు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.H1-127725/2015 E.No.28341)

16/172- విజయవాడ నగరపాలక సంస్థలోని వివిధ విభాగముల నందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు కౌన్సిల్ తీర్మానము నెం.MC/2025-2026/605, తేది.25-03-2025 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము, విజయవాడ నగర పాలక సంస్థ యందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు M.S.Office వర్క్ మరియు కంప్యూటర్ కు సంబంధించి ఇతర విధులు నిర్వహించుచున్నారు. ప్రస్తుతము జి.ఓ.యం.యస్.నెం.7 ఫైనాన్సు (HR.I-Plg.&Policy) డిపార్టుమెంటు, తేది:17-01-2022 ప్రకారము క్యాటగిరి-IIలోని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.18,500/-లు మరియు క్యాటగిరి-I లోని డేటా ప్రాసెసింగ్

ఆఫీసర్లకు రూ.21,500/-లు ది:01-01-2022 నుండి మంజూరు కాబడి చెల్లించుట జరుగుచున్నది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.605, తేది.25-03-2025 ప్రకారము క్యాటగిరి-IIలోని 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు నెలకు రూ.18,500/-ల చొప్పున మరియు క్యాటగిరి-Iలోని ఇద్దరు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లకు నెలకు రూ.21,500/-లు చొప్పున 2025-26 సంవత్సరమునకు చెల్లించుటకు అందుకు అగు వ్యయము Rs.1,18,38,000/-లు (Rs.1,13,22,000/- + 5,16,000/-) విజయవాడ నగరపాలక సంస్థ చెల్లించుటకు అనుమతి మంజూరు చేయడమైనది.

జి.ఓ.యం.యస్.నెం.124 MA & UD (D) డిపార్టుమెంటు, తేది:21-07-2025 ప్రకారము గవర్నమెంట్ వారు క్యాటగిరి-IIలో ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.18,500/-ల నుండి రూ.21,500/-లకు మరియు క్యాటగిరి-Iలో ఉన్న డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లకు రూ.21,500/-ల నుండి రూ.24,500/-లకు ది:21-07-2025 నుండి వేతనములు పెంపుదల చేయుచు ఉత్తర్వులు జారీచేసియున్నారు.

అందుపై, ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ నిభందనల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ నందు క్యాటగిరి-II క్రింద పని చేయుచున్న (APCOS) డేటా ఎంట్రీ ఆపరేటర్లు 51 మంది మరియు క్యాటగిరి-I క్రింద 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ల కాలము పై ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.124 MA & UD (D) డిపార్టుమెంటు, తేది:21-07-2025 ప్రకారము ఈ క్రింది విధముగా చెల్లించవలసియున్నది. అందుకు తగిన వ్యయము ఈ క్రింద చూపబడినది.

| **Sl. No.** | **Designation / Strength** | **Category** | **Existing Remuneration (Rs.)** | **Enhance Remuneration (Rs.)** | **Difference Remuneration (Rs.)** |
|---|---|---|---|---|---|
| 1 | Data Entry Operators ( 51 ) | II | 18,500/- | 21,500/- | 3,000/- |
| 2 | Data Processing operators ( 2 ) | I | 21,500/- | 24,500/- | 3,000/- |
| A) Total Gross Amount | | | 51 X 18,500/- = Rs.9,43,500/-<br>9,43,500 X 12 Months = Rs. 1,13,22,000/-<br><br>2 X 21,500/- = Rs.43,000/-<br>43,000 X 12 Months = Rs.5,16,000/- | 51 X 21,500/- = Rs.10,96,500/-<br>10,96,500 X 12 Months = Rs. 1,31,58,000/-<br><br>2 X 24,500/- = Rs.49,000/-<br>49,000 X 12 Months = Rs.5,88,000/- | 51 X 3000/- = Rs. 1,53,000/-<br>1,53,000X 8 Months = Rs. 12,24,000/-<br><br>2 X 3000/- = Rs.6000/-<br>6000 X 8 Months = Rs.48,000/- |
| B) Add employer share for E.S.I @ 3.25% | | | 1,13,22,000 X 3.25% = Rs.3,67,965/-<br><br>5,16,000 X 3.25% = Rs.16,770/- | 1,31,58,000 X 3.25% = Rs.4,27,635/-<br><br>5,88,000 X 3.25% = Rs.19,110/- | 12,24,000 X 3.25% =Rs.39,780 /-<br><br>48,000 X 3.25% =Rs.1,560 /- |
| C) Add employer share for E.P.F @ 13% | | | 1,13,22,000 X 13% = Rs.14,71,860/-<br><br>5,16,000 X 13% = Rs.67,080/- | 1,31,58,000 X 13% =Rs.17,10,540 /-<br><br>5,88,000 X 13% =Rs.76,440 /- | 12,24,000 X 13% =Rs.1,59,120 /-<br><br>48,000 X 13% =Rs.6,240 /- |
| Grand Total (A + B + C = D) | | | Rs.1,31,61,825/-<br>(As per the CR No.MC/2025-2026/605, Dt. 25-03-2025)<br><br>Rs.5,99,850/-<br>(As per the CR No.MC/2025-2026/605, Dt.25-03-2025) | Rs.1,52,96,175/-<br>(As per the G.O.Ms.No.124,MA&UD(D), Dt.21-07-2025.)<br><br>Rs.6,83,550/-<br>(As per the G.O.Ms.No.124,MA&UD(D), Dt.21-07-2025.) | Rs.**14,22,900**/-(To be Paid)<br><br>Rs.**55,800**/- (To be Paid) |
| **Grand Total** | | | **Rs.1,37,61,675/-** | **Rs.1,59,79,725/-** | Rs.**14,78,700**/- |

కావున, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు పెంచిన వేతనము క్యాటగిరి-IIలో ఉన్న 51 డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఒక్కొక్కరికి రూ.21,500/-లు చొప్పున 8 నెలలు (Aug 25 – Mar 26) ESI 3.25% + EPF 13% చెల్లించుటకును మరియు క్యాటగిరి-Iలో ఉన్న 2 డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు పెంచిన వేతనము ఒక్కొక్కరికి రూ.24,500/-లు చొప్పున 8 నెలలు ( Aug 25 – Mar 26 ) ESI 3.25% + EPF 13% వెరసి చెల్లించుటకును అందులకు 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అగు వ్యయము మొత్తము రూ. **14,78,700/-**లు( **Rs.14,22,900 + Rs.55,800** ) పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు, సదరు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.సి6-112947/2021 E.No.26954)

17/173- విజయవాడ నగరపాలక సంస్థలోని ప్రజారోగ్య విభాగము నందు 24 మంది **వాచ్‌మెన్** (APCOS) కౌన్సిల్ తీర్మానము నెం.MC/2025-2026/614, తేది.25-03-2025 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము, విజయవాడ నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగము నందు 24 మంది **వాచ్‌మెన్** (APCOS)లు విధులు నిర్వహించుచున్నారు. ప్రస్తుతము జి.ఓ.యం.యస్.నెం.7 ఫైనాన్స్ (HR.I-Plg.&Policy) డిపార్టుమెంటు, తేది:17-01-2022 ప్రకారము క్యాటగిరి-IIIలోని **వాచ్‌మెన్** (APCOS)లకు రూ.15,000/-లు ది:01-01-2022 నుండి మంజూరు కాబడి చెల్లించుట జరుగుచున్నది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.614, తేది.25-03-2025 ప్రకారము క్యాటగిరి-IIIలోని **వాచ్‌మెన్** (APCOS)లకు నెలకు రూ. 15,000/-ల చొప్పున 2025-26 సంవత్సరమునకు చెల్లించుటకు అందుకు అగు వ్యయము Rs.4,18,500/-లు విజయవాడ నగరపాలక సంస్థ చెల్లించుటకు అనుమతి మంజూరు చేయడమైనది.

జి.ఓ.యం.యస్.నెం.124 MA & UD (D) డిపార్టుమెంటు, తేది:21-07-2025 ప్రకారము గవర్నమెంట్ వారు క్యాటగిరి-IIIలో ఉన్న 24 **వాచ్‌మెన్** (APCOS)లకు రూ. 15,000/-ల నుండి రూ. 18,500/-లకు ది:21-07-2025 నుండి వేతనములు పెంపుదల చేయుచు ఉత్తర్వులు జారీచేసియున్నారు.

అందుపై, ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ నిబంధనల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ నందు క్యాటగిరి-III క్రింద పని చేయుచున్న **వాచ్‌మెన్** (APCOS) 24 మంది కాలము పై ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.124 MA & UD (D) డిపార్టుమెంటు, తేది:21-07-2025 ప్రకారము ఈ క్రింది విధముగా చెల్లించవలసియున్నది. అందుకు తగిన వ్యయము ఈ క్రింద చూపబడినది.

| **Sl. No.** | **Designation / Strength** | **Category** | **Existing Remuneration (Rs.)** | **Enhance Remuneration (Rs.)** | **Difference Remuneration (Rs.)** |
|---|---|---|---|---|---|
| 1 | Watchman(24) | III | 15,000/- | 18,500/- | 3,500/- |
| A) Total Gross Amount | | | 24 X 15,000/- = Rs.3,60,000 /- 3,60,000 X 12 Months = Rs. 43,20,000/- | 24 X 18,500/- = Rs.4,44,000/- 4,44,000X 12 Months = Rs. 53,28,000/- | 24X 3,500/- = Rs.84,000/- 84,000X 8 Months = Rs. 6,72,000/- |
| B) Add employer share for E.S.I @ 3.25% | | | 43,20,000X 3.25% = Rs.1,40,400/- | 53,28,000X 3.25% = Rs.1,73,160/- | 6,72,000X 3.25% = Rs.21,840/- |

| | | | |
|---|---|---|---|
| C) Add employer share for E.P.F @ 13% | 43,20,000X 13% = Rs.5,61,600/- | 53,28,000X 13% = Rs.6,92,640/- | 6,72,000X 13% =Rs.87,360 /- |
| Grand Total (A+B+C ) | Rs. 50,22,000/- (As per the CR No.MC/ 2025-2026/614, Dt.25-03-2025) | Rs. 61,93,800/- (As per the G.O.Ms.No.124,MA&UD (D)Dept.,Dt.21-07-2025) | Rs. 7,81,200/- ( To be Paid ) |

కావున, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు పెంచిన వేతనము క్యాటగిరి-III లో ఉన్న 24 **వాచ్‌మెన్** (APCOS) ఒక్కొక్కరికి రూ.18,500/-లు చొప్పున 8 నెలలు ( Aug 25 – Mar 26 ) ESI 3.25% + EPF 13% వెరసి చెల్లించుటకును అందులకు 2025-2026 ఆర్ధిక సంవత్సరమునకు అగు వ్యయము మొత్తము రూ.**7,81,200/-**లు పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు, సదరు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.F15-101773/2023 E.No.30681)

18/174- విజయవాడ నగరపాలక సంస్థలోని ఇంజనీరింగ్ విభాగములో జరుగు అన్ని రకములైన పనుల యొక్క నాణ్యతను పర్యవేక్షించి తగు సూచనలు ఇచ్చుటకు మరియు వివిధ రకములైన నిర్మాణ సామాగ్రి అనగా ఇసుక, కంకర, కాంక్రీటు మొదలగు వాటిని పర్యవేక్షించుటకు గాను ఏజెన్సీ ని (3rd Party Quality Control) తీసుకొనుటకు నోటీసు నెం. 40/CDB/VMC/2024-25, dt:10.01.2025 (ID:780362) ద్వారా RFP పిలుచుట జరిగినది.

అందుపై 10-01-2025 నందు టెండరు ఓపెన్ చేయగా ఈ క్రింద తెలిపిన 6 సంస్థల వారు పాల్గొనియున్నారు.

1. M/s. Mangalam Consultancy Services, Hyderabad.
2. M/s. Sri Siddhartha Consultancy, Hyderabad.
3. M/s. V.R. Siddhartha Engineering College (Autonomous).
4. M/s. M.V. Inspections & Testing Services India Pvt. Ltd, Vijayawada.
5. M/s. WAPCOS Limited, Hyderabad.
6. M/s. Siri Gio Solutions Pvt. Ltd, Vijayawada.

అందు పేర్కొన్న టెక్నికల్ అర్హతల ఆధారముగా కేవలం నలుగురు అనగా 1) M/s. Mangalam Consultancy Services, Hyderabad, 2) M/s Sri Siddhartha Consultancy, Hyderabad, 3) M/s. V.R. Siddhartha Engineering College (Autonomous), 4) M/s. M.V. Inspections & Testing Services India Pvt Ltd, Vijayawada వారు మాత్రమే అర్హతను పొందియున్నారు.

అందు, పై తెలిపిన సంస్థల వారు అర్హత పొందియున్న వారి ప్రైస్ బీడ్ **dt:02.09.2025** ఓపెన్ చేయగా ఈ క్రింది విధముగా టెండరు కోట్ చేసియున్నారు.

| S.No. | Name of the work | Name of the consultancy firm eligible in opening of financial bid | Total Score | Percentage Quoted (Excluding GST) | Rank |
|---|---|---|---|---|---|
| 1 | Appointment of 3rd party Quality Control Agency for all Engineering Works in Vijayawada Municipal Corporation. Rc.CE-117972/2024 (ID:780362) | M/s. Mangalam Consultancy Services, Hyderabad. | 85.00 | 0.300% | H-1 |
| 2 | | M/s. Sri Siddhartha Consultancy, Hyderabad. | 84.80 | 0.09% | H-2 |
| 3 | | M/s. M.V. Inspections & Testing Services India Pvt. Ltd, Vijayawada. | 80.74 | 0.380% | H-3 |
| 4 | | M/s.V.R. Siddhartha Engineering College (Autonomous), Vijayawada. | 71.66 | 0.625% | H-4 |

పైన తెలిపిన పట్టికనందు M/s. Mangalam Consultancy Services, Hyderabad వారు H-1 కాబడి కోట్ 0.30% (Exclding GST) నమోదు చేసియున్నారు.

ఈ ప్రతిపాదనను RFP ఎవాల్యేషన్ కమిటీ ముందు ఉంచగా, M/s. Mangalam Consultancy Services, Hyderabad ఇచ్చిన కోట్ 0.30% (Excluding GST) ను ఆమోదించినారు.

కావున Appointment of 3rd party Quality Control Agency for all Engineering Works in Vijayawada Municipal Corporation పనిని టెండరుదారులుగా M/s. Mangalam Consultancy Services, Hyderabad ఇచ్చిన కోట్ 0.30% (Excluding GST) ను నగర పాలక సంస్థ విజయవాడ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు ప్రస్తుతము చేపట్టుచున్న అన్ని పనులకు, పనుల యొక్క పరిపాలనా ఆమోదము దాటకుండా వర్తింపచేయుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.CE-117972/2024)

**<u>శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

19/175- విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఈ దిగువ పేర్కొన్న RRR కేంద్రాల ద్వారా ప్రజలకు సురక్షితమైన RO త్రాగు నీటిని అందించడానికి అవసరమగు విద్యుత్ మరియు నీటి సరఫరా కనెక్షన్లు ఏర్పాటు చేయుట కొరకు అనుమతి కోరుచున్నాను.

1. సితార సెంటర్
2. పంజా సెంటర్
3. మిల్క్ ఫ్యాక్టరీ
4. ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్
5. పాత గవర్నమెంట్ హాస్పిటల్

పైన తెలిపిన RRR కేంద్రాలలో ప్రజారోగ్యాన్ని ప్రోత్సహించడం కొరకు సురక్షితమైన త్రాగు నీటిని సౌకర్యవంతముగా అందేలా చేయటమే లక్ష్యంగా 20 లీటర్ల త్రాగు నీటిని క్యాన్ ఒక్కింటికి రూ.5/-ల ధరకు మాత్రమే ప్రజలకు అందించాలని, పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేయనున్న RRR కేంద్రాలకు విద్యుత్ మరియు నీటి సరఫరా కనెక్షన్లు అందించటానికి అనుమతి కోరుచున్నాను.

గౌరవనీయులైన పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ యలమంచిలి సత్యనారాయణ చౌదరి గారి మార్గదర్శకంలో ఈ ప్రాజెక్టు చేపట్టబడుతుంది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని మరియు పైన పేర్కొన్న కేంద్రాలలో విద్యుత్ మరియు నీటి సరఫరా కనెక్షన్లను వీలైనంత త్వరగా అందించడానికి

చర్యలు తీసుకోవాలని నేను వినయంగా అభ్యర్థిస్తున్నాను. ఈ ప్రాజెక్టు కు అగు విద్యుత్ ఛార్జీలు మరియు నీటి సరఫరా ఛార్జీలు మేము చెల్లించగలవారము. తద్వారా ప్రాజెక్టు సజావుగా అమలవుతుంది. అన్ని కార్యకలాపాలు VMC నిబంధనలకు అనుగుణంగా లోబడి ఉంటాయని మరియు సంబంధిత స్థానిక అధికారులతో సమన్వయంతో నిర్వహించబతాయని సదరు విషయం ఆమోదం కొరకు కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

20/176- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న కళ్యాణమండపములు చాలా చోట్ల వాటిలో లైట్లు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, నీటి వసతి వంటి కనీస సౌకర్యాలు లేకపోవుట వల్ల మనకు ఆదాయం రావడం లేదు. ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా కళ్యాణమండపాలలో ఎయిర్ కండిషన్ సౌకర్యం కల్పించుటతో పాటుగా అన్ని మౌళిక వసతులు మెరుగుపరచటం వల్ల కార్పోరేషన్ కు ఆదాయం కూడా పెరుగుతుందని అభివృద్ధి చర్య చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

21/177- నగర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో చాలా చోట్ల నివాస – వ్యాపార ప్రాంతాలలో పబ్లిక్ టాయిలెట్స్ లేనిచోట్ల రోడ్ల మీద రద్దీ ప్రాంతాలలో Place లు వెతుక్కొని "యూరినల్స్" పోస్తున్నారు. దీనివలన ప్రజలు ముఖ్యంగా నివాస ప్రాంతంలో మహిళలు దుర్గంతో తీవ్ర అసౌకర్యంగా ఉన్నారు. కావున అధికారులు అలాంటి ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యామ్నాయంగా మొబైల్ "టాయిలెట్స్" ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను.

22/178- విజయవాడ నగరంలోని కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఉన్న కళ్యాణమండపాలు / కర్మల భవన్ లు అన్నింటినీ అభివృద్ధి చేస్తూ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/179- నగర వ్యాప్తంగా ప్రధాన కూడళ్ళలో ఉన్న ఎలక్ట్రికల్ వైర్ లు కేబుల్ వైర్ లను తొలగించి వాహనదారులు స్థానిక ప్రజలను కాపాడుటకు వాటిని వెంటనే తొలగించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

24/180- విజయవాడ నగరంలో ఉదయం ఇంటి ఇంటికి వెళ్లి చెత్త సేకరించు పారిశుద్ధ్య కార్మికులు ప్రజల పట్ల పని పట్ల అంకిత భావంతో మెలగవలసినదిగా కోరుతున్నాము. వారికి సకాలంలో పనిముట్లు అందించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

25/181- విజయవాడ నగర ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని అందించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

26/182- 33వ డివిజన్ లో వీధులన్నీ 18 అడుగుల వెడల్పుతో ఉంటాయి. ఈ వీధులలో cable wires మరియు ఇతర తీగలతో street light కనబడకుండా మరియు రోడ్డు మీదకు కూడా చెట్లు కొమ్మలు వస్తున్నాయి. దీనివలన ప్రజలకు చాలా ఇబ్బంది ఉంటున్నది. కావున డివిజన్ లో చెట్లు కొమ్మలు వెంటనే తొలగించగలరు మరియు cable wire లను క్రమబద్ధీకరించి ప్రజలకు అసౌకర్యంగా లేకుండా చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

27/183- 33వ డివిజన్ లో వర్షం వస్తే రోడ్లన్నీ జలమయం అవుతున్నవి. దానివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున ఈ సమస్య పరిష్కారం కొరకు ప్రతి వీధిలో ఒక pit నిర్మించి దాని ద్వారా ప్రజలకు rain water ఇబ్బందులను తొలగించాలని ప్రతిపాదిస్తునాను.

**శ్రీమతి జి.సుభాషిణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదనలు:**

28/184- 32వ డివిజన్ అయోధ్యానగర్ మెయిన్ రోడ్డులో SC కళ్యాణమండపం 20 లక్షలతో నిర్మించి దాదాపు సంవత్సరం దాటినది. దానికి water pipe line, kitchen, bath room నిర్మించవలసినదిగా ప్రతిపాదించడం జరిగినది. ఇంతవరకు పని ప్రారంభించలేదు.

దానిని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. ఎందుకంటే అది నిరుపయోగముగా ఎవ్వరికి అందుబాటులో లేకుండా శిధిలావస్థకు చేరుకున్నది. VMC వారు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదిస్తునాను.

29/185- 32వ డివిజన్ Lotus Land Mark Sector-1 లో పార్కు కలదు. అది VMC పరిధిలోనే ఉన్నది. 32వ డివిజన్ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఈ పార్కు అన్ని వసతులతో అందుబాటులో ఉన్నది. కానీ అక్కడ local people దీనిని private స్థలం అని public ని అనుమతించటంలేదు. ఈ విషయం Ex-Commissioner దృష్టికి తీసుకొని వెళ్ళగా వారు Corporation boards పెట్టించారు. మరల ఇదే సమస్య పునరావృతం అయినది. కాబట్టి అధికారులు దీనిని పర్యవేక్షించి boards లేనందున VMC Boards పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన :</u>**

30/186- విజయవాడ నగరంలోని కృష్ణా నది పరివాహక ప్రాంతములో రాజీవ్ గాంధీ పార్కు ఎదురుగా గత 2009 సం.లో అప్పటి ఎం.ఎల్.ఏ లు మంత్రులు సహకారంతో రాయలు వారి 500వ పట్టాభిషేకం మహోత్సవం సందర్భముగా కార్పోరేషన్ వారి ఆధ్వర్యములో విగ్రహం నెలకొల్పబడింది.

కానీ రాయలు వారి జయంతి, పట్టాభిషేకం, వర్ధంతి కార్యక్రమాలు మాత్రం నిర్వహించకపోవడం బాధాకరంగా వుంది. ప్రస్తుతం విగ్రహం చుట్టూ వున్న గ్రానైట్ పగిలిపోవడం, చుట్టూ వున్న దిమ్మ కూడా పెచ్చులు లేవటం జరిగింది. అయినా కానీ కొన్ని సంవత్సరములుగా ప్రభుత్వము చేయని కార్యక్రమాలు రాయలసేన ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యములో రాయలవారి కార్యక్రమములు నిర్వహిస్తున్నారు.

రాయలసేన ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యములో (టైల్స్, లైట్లు, మెట్లు, గ్రిల్స్) శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి సంబంధించిన ప్రతి పనిని చేయటానికి ముందుకు వచ్చియున్నారు. కావున రాయలసేన ఛారిటబుల్ ట్రస్టు వారికి అవకాశం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(ఇందుతోపాటు రాయలసేన ఛారిటబుల్ ట్రస్టు వారి అర్జీని జతపరుస్తున్నాను)

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

31/187- 33వ డివిజన్ లో ఉన్న డ్వాక్రా సంఘాలు కూర్చొని మీటింగు పెట్టుకోవటానికి స్థలం లేకపోవడం వలన చాలా ఇబ్బంది పడుతున్నారు. మాకు రెండు సచివాలయాలు అనగా 215, 217 తాడంకి వారి వీధిలో VMC బిల్డింగ్ లో ఉన్నవి. కావున ఆ సచివాలయాల పైన ఒక రూము ఏర్పాటు చేస్తే ఈ డ్వాక్రా సంఘాలు అన్ని మీటింగ్లు పెట్టుకోవటానికి బాగుంటుందని సభ్యులు అందరూ వచ్చి నాకు చెప్పడం జరిగింది. కావున ప్రజాభిప్రాయం మేరకు తాడంకి వారి వీధి ఉన్న 215, 217 సచివాలయం పైన ఒక shed చుట్టూ గోడలతో నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

32/188- 33వ డివిజన్ లో ఉన్న కర్మల భవనం పూర్తిగా శిధిలమయినది. అక్కడ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున అక్కడి ప్రజల అవసరార్ధం వెంటనే కర్మల భవనం నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

33/189- 33వ డివిజన్ లో క్రొత్తగా నిర్మితమవుతున్న G.S.Raju రోడ్డు 3 Traffic Police Station ప్రక్కన ఉన్న A.S.Raju Park నందు Toilets మరియు Watchman Room నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

34/190- 33వ డివిజన్ లో వీధి కుక్కల సమస్య చాలా ఎక్కువగా ఉన్నది. ఇంతకాలం అధికారులు సుప్రీమ్ కోర్టు Guide lines వల్ల ఏమీ చెయ్యలేకపోతున్నాము అని చెబుతున్నారు. ఇప్పుడు Supreme Court కుక్కల మీద చర్యలు తీసుకోమని చెప్పిన విషయం మీద ఎటువంటి సమాచారం ఉన్నదో తెలుపుతూ మా డివిజన్ లో ఉన్న కుక్కల సమస్య మీద చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

35/191- డివిజన్ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించడానికి వారికి కావలసిన రోడ్లు మరియు UGD మూతలు మార్చడం, Paver blocks వాటికి సంబంధించి ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. వాటిని కౌన్సిల్ లో ఆమోదించడం జరిగింది. కానీ Tender అయ్యాక కూడా రోజులు గడుస్తున్నా పనులు మొదలు పెట్టకపోవడం చాలా దారుణం. 33వ డివిజన్ లో ఉన్న పనులు Tender పూర్తి అయినవి వెంటనే మొదలు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

36/192- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పింఛన్లు నిలుపుదల చేసి రద్దు చేయు చర్యలు వెంటనే ఉపసంహరించాలని అర్హులైన లబ్దిదారులు వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళ, తదితర సామాజిక సంక్షేమ పింఛన్లు పొందుటకు అర్హులైన వారు దరఖాస్తులు సచివాలయాల వద్ద స్వీకరించునట్లు రాష్ట్ర ప్రభుత్వం తగు ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

37/193- విజయవాడ నగరంలో బుడమేరు వరద నివారణకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్ణయించిన అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని, ఆ పనులు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

38/194- 22వ డివిజన్ లో దోభీఖానా ఉన్నది. ఈ దోభీఖానా లోని రజక సోదరులు బట్టలు శుభ్రం చేసుకునే ప్రదేశాలలో పైన షెడ్లు ఏర్పాటు చేయగలరు. వారు ఎండ మరియు వానకి ఇబ్బంది పడుచున్నారు.

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

39/195- 4వ డివిజన్ యందు Film Nagar Colony, Park మరియు వెటర్నరీ కాలనీ పార్కు యందు UGD Plants ఏర్పాటు చేయటం జరిగినది. ఈ Plants వద్ద వాకింగ్ ట్రాక్ లలో నడుచు వారికి మరియు Park కి ఆహ్లాదం కోసం వచ్చు వారికి మరియు ఆడుకోవటానకి వచ్చిన పిల్లలకు బాగా దుర్వాసన వచ్చున్నది. కావున ఆధునికమైన పద్ధతులు ఏవయినా ఉంటే ఆ పద్ధతుల ద్వారా UGD ప్లాంటు నుండి దుర్వాసనను అరికట్టవలసినదిగా మరియు Regular గా Plants ను Maintain చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :</u>**

40/196- విజయవాడలో పలు ప్రాంతాలలో లైట్లు వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నేరాల సంఖ్య కూడా పెరుగుతుంది కావున కార్పోరేషన్ అధికారులు లైటింగ్ సిష్టమును సక్రమ మార్గంలో పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

41/197- నగరంలో ఉన్న పార్కులలో చాలా చోట్ల ఆకతాయిలు - సంఘ విద్రోహులు చేరి పార్కులకు వస్తున్న ప్రజలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. వాటిని అరికట్టవలసినదిగా పార్కులలో నిఘా పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

42/198- విజయవాడలో "కాల్వ ఒడ్డు లను" గ్రీనరీతో సుందరీకరణ చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేసి అక్కడ లైట్లు కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

43/199- గత సంవత్సరం వచ్చిన వరదలలో 43వ డివిజన్ ప్రజలు నిరాశ్రయులు అయ్యారు. ఆర్థికముగా కోలుకోని విధముగా నష్టపోయారు.

మరి ఈ సంవత్సరం కూడా వరదలు వస్తాయని ప్రజలు భయపడుతున్నారు. ఈ మధ్య వచ్చిన వర్షాలకు Boats ఏర్పాటు చేసినారు. గత సంవత్సరం లాగా నష్టపోకుండా

అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలుపుతూ ఇక వరదలు రాకుండా పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

44/200- డివిజన్ పరిధిలో కుమ్మరి బజార్ ప్రాంతంలోకి కొండమీది నుండి వచ్చే నీటితో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. కనుక, కొండమీది నుండి చిన్న బోర్డింగ్ స్కూల్ మీదుగా ఈ ప్రాంతంలోకి ప్రవేశించే వాడుక నీటిని దిశ మార్చవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

45/201- డివిజన్ పరిధిలో చేయవలసిన అనేక అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు పలుసార్లు కౌన్సిల్ లో ఆమోదింపబడిన వాటికి సంబంధించిన వివరాలు తెలియచేయవలసినదిగా ప్రతిపాదించుచూ, ఆమోదించబడి Tender కూడా పూర్తయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రతిపాదించుచున్నాను.

46/202- Revenue Ward No.16, Block No.21 & NTS No.23 లో గల నాలుగు సెంట్లు భూమి రాజ్యాంగ నిర్మాత, పేదల పాలిట పెన్నిధి డా. B.R.అంబేద్కర్ గారికి ప్రభుత్వ భూమిలో గుడి నిర్మించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ మహాదేవు అప్పాజీరావు, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

47/203- 37, 50, 51, 52, 53వ డివిజన్ ల లోని మురుగునీరు గానీ, వర్షపు నీరు గానీ ఒకేసారి 53వ డివిజన్ పరిధిలోని గణపతిరావు రోడ్డు, గులాం మొహిద్దీన్ వీధి మరియు సుబ్బరామయ్య వీధుల లోకి వచ్చి చేరుట వలన ఆ ప్రాంతమంతయు ముంపుకి గురి అయి ప్రాణ, ఆస్థి నష్టం జరుగుచున్నది.

దీనికి పరిష్కారంగా ఇక్కడ నిలిచిపోయే వర్షపు నీరు మురుగునీరు వీలయినంత త్వరగా బుడమేరుకు పంపుటకు వెహికల్ డిపో వద్ద యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

48/204- విజయవాడ నగరంలో కాలువలలో ఉన్న మంచినీటి పైపు లైన్ లను తొలగించి, మంచినీరు పొల్యూషన్ కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

49/205- విజయవాడ నగరంలో స్ట్రీట్ లైట్స్ కి సంబంధించినటువంటి రిపేర్లు చేయుటకు తగినంత సిబ్బంది లేనందున తక్షణం కొత్త వారిని తీసుకోవలసినదిగా కౌన్సిల్ వారు నిర్ణయం తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

50/206- 33వ డివిజన్ లో గత 5 సంవత్సరములుగా నిర్మిస్తున్న DP Station పనులు త్వరతగతిన పూర్తి చేసి ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

51/207- 17వ డివిజన్ నుండి బందరు రోడ్డుకు వెళ్ళుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నది. అక్కడ అండర్ పాస్ ఏర్పాటు చేయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

52/208- 17వ డివిజన్ లో అండర్ గ్రౌండ్ పైపు లైన్స్ ప్రతిరోజూ మురుగునీరు పొంగుతున్నది. ఈ సమస్య గత రెండు కౌన్సిల్ లో పెట్టుట జరిగినది. వీలైనంత త్వరగా పనులు ప్రారంభించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన :</u>**

53/209- నగరాన్ని గ్రేటర్ విజయవాడగా తీర్చి దిద్దాలనే ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదంతో పెండింగ్ లో ఉన్నాయి. నగర జనాభా పెరుగుతున్న దృష్ట్యా అనేక మౌళిక వసతులు, సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ప్రస్తుత నగర విస్తీర్ణం 61.88 చ. కిలో మీటర్లు మాత్రమే ఉన్నందున విజయవాడ శివారు ప్రాంతాలు అయిన 43 గ్రామ పంచాయితీలను

నగరంలో విలీనం చేయటం ద్వారా గ్రేటర్ విజయవాడగా తీర్చిదిద్దాలన్న ప్రజల ఆకాంక్షకు అనుకూలంగా ప్రతిపాదనను ఆమోదించి ప్రభుత్వానికి పంపాలని గ్రేటర్ గా తీర్చిదిద్దటం వలన నగర విస్తీర్ణం 61.88 చ.కి. నుండి 400 చ.కిలో మీటర్లు పైగా విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది. కార్పోరేషన్ అవసరాలకు స్థల భావన సమస్య తీరుతుంది. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు, నిధులు సమకూర్చుకోవటానికి వీలు కలుగుతుంది. ఈ మేరకు విజయవాడ పార్లమెంటు సభ్యులు గౌ. శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) గారు విజయవాడ మునిసిపల్ కమీషనరు గారికి వ్రాసిన లేఖకు అనుగుణంగా నగరంలో మరెన్నో వసతులు పెంచాలి అన్న ప్రతిపాదనను ఏకగ్రీవంగా కౌన్సిల్ సభ్యులు ఆమోదించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

54/210- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రవహించు బుడమేరు 2024వ సంవత్సరము సెప్టెంబరు 1వ తేదీన అకాల వర్షములకు వరదల వలన ప్రజలు ఎప్పుడూ లేని విధముగా లక్ష మంది ప్రజలు వరదలకు గురి అయి, నిరాశ్రయులైనారు. దీనికి సంబంధించి భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు బుడమేరు వలన రాకుండా విజయవాడ నగరపాలక సంస్థ మరియు రాష్ట్ర ప్రభుత్వము యాక్షన్ ప్లాను తీసుకోవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

55/211- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కొన్ని డివిజన్ల యందు ప్రజలు కొండ ప్రాంతాలలో నివసిస్తున్నారు. వారి వాహనాలు పార్కింగ్ చేయుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున నగరంలో కొండ ప్రాంత డివిజన్ల యందు ప్రజలు వాహనాలు పార్కింగ్ కు అవకాశం ఉన్నంత వరకు పార్కింగ్ సదుపాయాలు కల్పించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

56/212- విజయవాడ నగరంలో చిన్నపాటి వర్షానికి అనేక ప్రాంతాలు పూర్తిగా జలమయం అవుచు నగర ప్రజలు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొనుచున్నారు. నగరంలో అనేక డ్రెయిన్లు మురుగునీరు రోడ్లపై పొంగి ప్రవహిస్తున్నవి. దీనివలన కూడా తీవ్ర సమస్యలు ఏర్పడుచున్నవి.

కావున నగరంలో ముంపు సమస్య పరిష్కారం కొరకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

57/213- విజయవాడ నగరంలో వివిధ డివిజన్ల యందు అభివృద్ధి పనులు మంజూరు చేయబడి నిర్మాణ పనులు ప్రారంభించనివి మరియు ప్రారంభించి నిర్మాణ పనులు నిలుపుదల చేయబడినవి వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

58/214- విజయవాడ నగరంలో ప్రధానమైన రోడ్లు మరియు అంతర్గత రోడ్ల యందు నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్ స్టాపులు ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

59/215- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేయుచున్న మినిమమ్ టైమ్ స్కేల్ NMR ఉద్యోగ సిబ్బందికి సుప్రీమ్ కోర్టు అత్యున్నత న్యాయ స్థానం తీరుపు ననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారిచే జారీ చేయబడిన G.O.Ms.No.151 MA&UD(D) డిపార్టుమెంటు, dt.31-07-2025 ఉత్తర్వులు నగరపాలక సంస్థ కౌన్సిల్ ద్వారా రికార్డు చేసి అమలు జరుపవలసినదిగా కోరుచున్నాను.

**<u>Note:</u>** ప్రతిపాదనతో పాటు G.O. కాపీ జతపరచడమైనది.

60/216- విజయవాడ నగర ప్రజలకు అవసరమైన విజ్ఞానం అభివృద్ధి పరచుకొనుటకు గ్రంధాలయాలు ప్రతి డివిజన్ నందు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

61/217- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగులు నివాస గృహాలు నిర్మాణం కొరకు కేటాయించబడిన ప్లాట్లు నందు మిగిలిన కేటాయించని ప్లాట్లు నగరపాలక సంస్థ ఉద్యోగులు సీనియారిటీ అర్హతలు ఆధారంగా ఇళ్ళ ప్లాట్లు కేటాయించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

62/218- విజయవాడ నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు వివిధ సమస్యల పరిష్కారం కొరకు ది.24-12-2023 నుండి 12-01-2024 వరకు నిర్వహించిన 17 రోజులు సమ్మె సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సహా నిర్వహించిన సమ్మె విరమణ ఒప్పంద అగ్రిమెంట్ జరిగిన తీర్మానాలు ప్రకారం సమ్మె కాలపు వేతనాలు చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

63/219- విజయవాడ నగరంలో నివాస గృహాలు లేని ప్రజలకు AP టిడ్కో + PMAY పథకం ద్వారా శాశ్వత నివాస గృహాలు కేటాయించుటకు నిర్మించబడిన లబ్ధిదారులు ఎదుర్కొను సమస్యలు వెంటనే పరిష్కరించాలని లబ్ధిదారులకు నివాస గృహాలు కేటాయించుటకు అవసరమైన మౌళిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

64/220- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, పార్కు, వెహికల్ డిపో కార్మికులు నిర్వహించిన 28 రోజులు సమ్మె సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయబడిన G.O.Ms.No.124, dt.21-07-2025 ని నగరపాలక సంస్థ కౌన్సిల్ నందు రికార్డు చేసి అమలు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

65/221- 43వ డివిజన్ పరిధిలో గల out fall drain చర్చి సెంటర్ బై-పాస్ రోడ్డు కటింగ్ చేయలేదు. దానివలన ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. HB కాలనీ భవానీపురం స్వాతి రోడ్డు మొత్తం మునిగిపోతున్నది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోతున్నాయి. RTC వర్కు షాప్ రోడ్డు అన్నా క్యాంటీన్ దగ్గర బై-పాస్ రోడ్డు కటింగ్ చేసి ప్రజలు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

66/222- 43వ డివిజన్ పరిధిలో గల ఊర్మిళా సుబ్బారావు నగర్ లో నడి రోడ్డు మీద కరెంటు పోల్స్ అడ్డుగా ఉన్నాయి. మరియు కాల్వలలో కరెంటు పోల్స్ ఉండుట వలన పారిశుద్ధ్య సమస్యలు ఉన్నాయి. వాటిని వెంటనే తీయగలరు. 8 అడుగుల రోడ్డు మధ్యలో కరెంటు పోల్స్ ఉన్నాయి. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

67/223- 43వ డివిజన్ పరిధిలో గల Parks స్థలాలకు చుట్టూ compound walls కట్టమని గతంలో పెట్టి యున్నాను. కానీ పనులు మొదలు పెట్టలేదు. తక్షణమే పనులు మొదలు పెట్టగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

68/224- గత 30 సంవత్సరములుగా VMC నందు ఎటువంటి ప్రమోషన్స్ లేకుండా వివిధ శాఖల నందు Class-4 క్యాటగిరీ నందు విధులు నిర్వహిస్తున్నారు. వారికి రికార్డు అసిస్టెంట్ పోస్టులు సీనియారిటీ లిస్టు ఫైనల్ చేసి వారికి న్యాయం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. ఉద్యోగులు ఇచ్చిన లెటర్ జతచేయుచున్నాను.

**ప్రత్యేక కమిటీల నుండి కౌన్సిల్ వారికి వచ్చిన ప్రతిపాదనలు**

***మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ:***

**శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.10, తేది.01-09-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

69/225- 33వ డివిజన్ లో అమృత్ పథకం ద్వారా ప్రజలకు చాలా యిబ్బంది కలుగుచున్నది. ప్రజలకు ఎక్కడా కూడా మంచి నీరు అందటం లేదు. కావున, అధికారులు వెంటనే డివిజన్ లో వున్న ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన మంచి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.12, తేది.01-09-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

70/226- 7వ డివిజన్ లో బాడవపేట 3వ లైన్ కి వాటర్ అండ్ అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ లైన్లు పాతవి అయిపోవటం వలన వాటర్ పొల్యూషన్ ఎక్కువగా రావటం జరుగుతుంది. కావున నూతనంగా వాటర్ పైప్ లైన్ వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.13, తేది.01-09-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

71/227- 64వ డివిజన్ లోని భీమిరెడ్డి వెంకటరెడ్డి నగర్ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సౌకర్యము లేనందున మెయిన్ ట్రంక్ లైన్ మరియు సైడ్ రోడ్లకు నూతనంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్స్ వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.14, తేది.01-09-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

72/228- 7వ డివిజన్ లోని ఉడుమల రామారావు వీధి శిఖామణి సెంటర్ నందు బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం ప్రక్క వీధిలో వాటర్ పొల్యూషన్ అయి స్థానిక ప్రజలు బాగా యిబ్బందిపడుచున్నారు. కావున, కొత్తగా వాటర్ పైపు లైన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.15, తేది.01-09-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

73/229- 7వ డివిజన్ లోని ఉడుముల రామారావు ప్రక్క వీధిలో శిఖామణి సెంటర్ నందు బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం ప్రక్క వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వేసి చాలా సంవత్సరములు అవటం వలన డ్రైనేజి పొంగిపోతుంది. కావున, కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ :*

**శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్, 19వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.13, తేది.01-09-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

74/230- 19వ డివిజన్ లోని బృందావన్ కాలనీ సిరీస్ రాజు రోడ్డులో ఉన్నటువంటి VMC స్థలము నిరుపయోగంగా ఉండి పిచ్చి మొక్కలతో అరణ్య ప్రాంతములా ఉన్నది. కాలనీ వాసుల కోరిక మేరకు దానిలో గ్రీనరి అభివృద్ధి చేసి బెంచ్ లు ఏర్పాటు చేసి పిల్లలు ఆడుకునేందుకు సౌకర్యంగా అట వస్తువులను అమర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్, 19వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.14, తేది.01-09-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

75/231- 19వ డివిజన్ లోని లబ్బీపేట ఆర్ & బి క్వార్టర్స్ రోడ్డులో బందరు కాలువ కట్ట డ్రైనేజి పంపింగ్ స్టేషన్ (DPS) దగ్గర నుండి వేంకటేశ్వరస్వామి టెంపుల్ వరకు ఉన్న స్థలములో విపరీతంగా మొక్కలు పెరిగి అరణ్య ప్రాంతములా తయారై విషసర్పాలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి, ఆ ప్రాంత వాసుల కోరిక మేరకు అక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.15, తేది.01-09-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

76/232- 30వ డివిజన్ బుడమేరు బ్రిడ్జి దగ్గర నుండి దేవి నగర్ 8వ లైన్ ఆచంట వెంకట రత్నం నాయుడు జంక్షన్ వరకు వున్న మెయిన్ రోడ్డు పెద్ద రోడ్డు అగుట వలన అక్కడ వున్న లైటింగ్ సరిపోవుట లేదు. కావున, వాటి స్థానములో పెద్ద లైట్స్ ఏర్పాటుచేసి ట్రాఫిక్ నకు అంతరాయం లేకుండా లైటింగ్ ఏర్పాటు చేయుచూ మరియు దేవినగర్ 8వ రోడ్డు మధురానగర్ బ్రిడ్జి జంక్షన్ అగుట వలన అక్కడ కూడా లైటింగ్ సరిపోవుట లేదు. కావున, పై జంక్షన్ నందు హై మాస్టు లైట్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.16, తేది.01-09-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

77/233- 17వ డివిజన్ లో హై మాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయమని గత కౌన్సిల్ లో పెట్టినాము. తీర్మానము చేయుట జరిగినది. కానీ యిప్పటికీ ఏర్పాటు చేయలేదు. ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

17వ డివిజన్ లో కరెంటు పోల్స్ పాడైపోయినవి. రెండు కొత్త పోల్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.17, తేది.01-09-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

78/234- 17వ డివిజన్ లో సిద్దెం కృష్ణా రెడ్డి కమ్యూనిటీ హాల్ R.C.M. School ప్రక్కన ఉన్నటువంటి ఫంక్షన్ హాలులో ఫ్యాన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

***<u>పారిశుద్ధ్యం, ఆరోగ్య ప్రత్యేక కమిటీ :</u>***

**<u>శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను పారిశుద్ధ్యం, ఆరోగ్య ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.5, తేది.01-09-2025 నందు 64 డివిజన్ లలో పారిశుద్ధ్య పరిస్థితుల మెరుగుదలకు తగిన శానిటేషన్ సిబ్బందిని, పరికరములు మరియు సరిపడా వాహనములు సమకూర్చుటకు తగిన చర్యలు చేపట్టాలని తీర్మానిస్తూ కౌన్సిల్ వారి ముందుంచడమైనది :</u>**

79/235- 30వ డివిజన్ నందు శానిటరీ సిబ్బంది చాలా తక్కువగా ఉండుట వలన పారిశుద్ధ్యం సరిగా జరుగుట లేదు. స్థానిక రామకృష్ణాపురం, దేవినగర్ మధ్యకట్ట వరకు మాత్రమే గతంలో ఉండేవి. యిప్పుడు అదనంగా గద్దె వెంకట రామయ్య నగర్, దావు బుచ్చయ్య కాలనీ, వినాయక నగర్, Trendset Meadows Colony అదనంగా ఏర్పడినవి. కావున, సరిపడు విధముగా, పాపులేషన్ కు తగినట్లు గా శానిటరీ సిబ్బందిని మరియు బాస్కెట్ కలెక్షన్ కొరకు

వాహనములు మరియు పరికరములను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను పారిశుద్ధ్యం, ఆరోగ్య ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.6, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ దోమల వలన వ్యాధులు ప్రబలకుండా ఉండుటకు తగు చర్యలు తీసుకొనుటకు గాను కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

80/236- 30వ డివిజన్ విస్తరించుట వలన మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులు ప్రబలుచున్నవి. కావున, మలేరియా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

***<u>క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ :</u>***

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ డివిజన్ మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.29, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

81/237- 23వ డివిజన్ లెనిన్ సెంటర్ లోని హేరా టీ స్టాల్ రోడ్డు కి ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేదు. డోర్ నెం.27-1/3-1 నుండి 27-1/3-3 వరకు హేరా టీ స్టాల్ నుండి బీసెంట్ రోడ్డు పార్కింగ్ వరకు గల నా తండ్రి గారైన "స్వర్గీయ నెలిబండ్ల అమృత్ రాజ్ రోడ్డు" గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

నా తండ్రి గారు కాలం చేయక ముందు స్థానిక లెనిన్ సెంటర్ లో ఎన్నో స్వచ్చంధ సేవా కార్యక్రమాలు, పేదలకి అన్నదానం, చలివేంద్రాలు, బట్టల పంపిణి కార్యక్రమాలు చేసియున్నారు. ఈ ప్రాంతములో మంచి గుర్తింపు పొంది వున్నారు. ఈ ప్రాంతము అంతా వాణిజ్య ప్రాంతము. కావున, ఈ రోడ్డుకి నెలిబండ్ల అమృతరాజ్ రోడ్డు" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

Note: స్థానిక ప్రజల వ్యాపారస్తుల యొక్క "ఎటువంటి అభ్యంతరము మాకు లేదు" అనే పత్రము సంతకాలతో వున్న పత్రము జతపరుస్తున్నాను.

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.124, తేది: 24-06-2025 నందు "క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ" నకు రిఫర్ చేయడమైనది)

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ డివిజన్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.30, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

82/238- గుణదల 1వ డివిజన్ పరిధిలో టీచర్స్ కాలనీ డోర్ నెం.49-4-19/3 F గల వీధికి స్థానిక ప్రజల కోరిక ప్రకారం "డా. గుమ్మడి సంపత్ కుమార్ వీధి" పేరును పెట్టవలసినదిగా కోరుతున్నాను.
(యిందుతోపాటు స్థానిక నివాసస్తుల సంతకాలతో కూడిన లేఖను జతపరచడమైనది)

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ డివిజన్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.31, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

83/239- గుణదల 1వ డివిజన్ పరిధిలో చిన్న ఇనుప వంతెన ఎదురుగా వున్న Sai Paradise Apartment ప్రక్క గల వీధికి స్థానిక ప్రజల కోరిక మేరకు "రాధా భవన్ రోడ్డు" గా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.
(యిందుతోపాటు స్థానిక నివాసస్తుల సంతకాలతో కూడిన లేఖను జతపరచడమైనది).

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ డివిజన్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.34, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

84/240- 4వ డివిజన్ భారతీ నగర్ 7వ నెంబరు రోడ్డుకు పూజ్యులు, పెద్దలు, గౌరవనీయులు, సమాజ సేవా కార్యక్రమములలో ముందుండు వ్యక్తి అధ్యాపకులుగా అనేక మందిని ఉన్నతులుగా తీర్చిదిద్దిన వ్యక్తి శ్రీ యం.సి. దాస్ గారి గురించి కొన్ని

1) నగరంలోను, రాష్ట్రంలోను అనేక సంస్థలకు మానవ వనరుల అభివృద్ధి ట్రైనర్ గా వ్యవహరిస్తున్నారు.
2) రోటరీ అంతర్జాతీయ సంస్థలో 2005-2006వ సం.ములో గవర్నర్ గా వ్యవహరించినారు.
3) 1987-88 సం.ములో Dr. NTR Health University నందు ఎకడమిక్ ఆఫీసర్ గా పనిచేసినారు.
4) పిల్లలకు పోలియో చుక్కలు నిమిత్తము వారి రిటైర్మెంట్ పారితోషికము మొత్తం రోటరీ ఫౌండేషన్ గా ఇచ్చినారు.
5) భారతీ నగర్ అభివృద్ధి కి విశేషముగా కృషి చేసినారు.
6) మన కార్పోరేషన్ కు గౌరవ సలహాదారుగా వ్యవహరించినారు.

అటువంటి విశిష్ట వ్యక్తి పేరు భారతీ నగర్ 7వ రోడ్డుకు పెట్టవలసినదిగా "భారతీ నగర్ వెల్ఫేర్ సొసైటీ" వారు ఏకగ్రీవముగా ఆమోదించినారు. కావున, వారి అభ్యర్థన మేరకు ప్రతిపాదన ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.
(యిందుతోపాటు "భారతీ నగర్ వెల్ఫేర్ సొసైటీ" వారి లేఖను జతపరచడమైనది)

**<u>శ్రీ మండేపూడి ఛటర్జీ, 37వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.35, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

85/241- విజయవాడ మరాఠీ మరియు నార్త్ ఇండియన్ సమాజం నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ఎదురుగా గల అవుట్ గేటు వైపు ఎదురుగా గల పార్కు నందు "ఛత్రపతి శివాజీ" విగ్రహం ప్రతిష్ఠించుటకు వారి సొంత ఖర్చులతో నిర్మించుటకు అనుమతి యివ్వవలసినదిగా కోరుచున్నాము. పార్కు maintenance కూడా వారి సొంత ఖర్చులతో నిర్వహించెదరు. దయచేసి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి, 33 వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.36, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

86/242- 33వ డివిజన్ లో 3వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కన పార్కునకు చాలా సంవత్సరముల క్రిందట "A.S. Raju Park" అని పేరు పెట్టి అది ఉపయోగం లోకి లేకుండా అయ్యినది. కానీ యిప్పుడు నేను కార్పొరేటర్ గా వచ్చిన తరువాత Council నందు ప్రతిపాదన పెట్టగా యిప్పుడు పార్కు నూతనంగా తయారు అగుచున్నది. వి.యం.సి. లో చాలా సీనియర్ సభ్యులు కార్పొరేషన్ లో ఎంతో మందికి సహాయ సహకారములు అందించిన సభ్యులు శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి గారు ఈ మధ్య చనిపోవడం జరిగింది. కావున, ఆయన సేవలను గుర్తిస్తూ ఇప్పుడు నిర్మిస్తున్న పార్కుకు "A.S. Raju & Sistla Ramalinga Murthy Park" గా పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.
(స్థానికుల సంతకములతో కూడిన లెటర్ జతచేయడమైనది)

**<u>శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 52వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.38, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

87/243- 52వ డివిజన్ మల్లికార్జునపేట నందలి డోర్ నెం.10-13-19 నుండి 10-13-180 మరియు 10-14/2-8 నుండి 10-14/2-24 వరకు గల వీధిలో గత 75 సంవత్సరాలుగా స్థిర నివాసం ఉన్న విశ్వజన సేవా సమితి వ్యవస్థాపకులు, స్వరాష్ట్రా సమరయోధుల సంఘ అధ్యక్షులు ప్రముఖ సోషలిస్ట్ నాయుకులు కీర్తిశేషులు దొడ్ల రామారావు గారు సహజ కవిగా కళలను ప్రోత్సహించుటకు సమతాసాహితి మండలి స్థాపన, మల్లిఖార్జునపేట ప్రాంతములో వయోజన విద్యా కేంద్ర స్థాపన, త్రాగు నీటి సమస్యల పరిష్కారం, నిరుపేదలకు ఆర్థిక సహకారం, ప్రభుత్వం ద్వారా వివిధ పెన్షన్ మంజూరు, ఇళ్ళ పట్టాల మంజూరు వంటి అనేక సేవా కార్యక్రమాలను నిస్వార్థంగా కృషి చేసిన వ్యక్తి శ్రీ దొడ్ల రామారావు గారి సేవలకు గుర్తుగా పై తెలిపిన ప్రాంతమునకు ఎటువంటి వీధి పేరు లేనందున సదరు వీధికి "కీర్తిశేషులు దొడ్ల రామారావు వీధి" గా నామకరణం చేయాలని ప్రతిపాదించుచున్నాను.

దీనితోపాటు దొడ్ల హేమంత్ కుమార్ టూర్స్ & ట్రావెల్స్ వారి స్థానికుల సంతకములతో కూడిన లేఖను జతపరచడమైనది.

**<u>శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ, 39వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.39, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

88/244- 39వ డివిజన్ గుప్తా సెంటర్ పడమర భాగములో గల వీధినకు అనగా డోర్ నెం.1-3-16, 1-3/18-31 నుండి 1-3/18-37 డోర్ నెంబర్లు కలిగిన నివాసాలకు వీధి పేరు లేనందున, అ స్థానికులు గ్యాస్ బుక్ చేయాలన్నా, అడ్రస్ చెప్పాలన్నా, పోస్టల్ సేవలు వినియోగించుకోవాలన్నా యిబ్బందులు పడుతున్నారని వారి సమస్య నా దృష్టికి తీసుకురాగా, స్థానికుల కోరిక మేరకు ఆ వీధినకు స్థానికంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన పెద్దలు కొల్లా చిన్న అంకారావు గారి పేరును ఆ వీధికి పెట్టమని కోరగా వీధినకు “కొల్లా చిన్న అంకారావు వీధి” అను పేరును ప్రతిపాదించుచున్నాను.
(యిందుతోపాటు స్థానిక నివాసస్తుల సంతకాలతో కూడిన లేఖను జతపరచడమైనది)

**<u>శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి, 42వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.40, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

89/245- డా. మేడిశెట్టి వినోద్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ శ్రేయాస్ ఆర్థో & స్కిన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, భవానీపురం, విజయవాడ వారు టీచర్స్ కాలనీ లోని ఆశ్రమం రోడ్డుగా పిలువబడుచున్న 4వ లైన్ నందలి డోర్ నెం.76-14-10/ఎ నుండి 76-14-223/7 వరకు మేడిశెట్టి వెంకట సాయిబాబు వీధిగా మార్చవలసినదిగా కోరియున్నారు.

గతములో అ యొక్క ప్రాంతములో ఆశ్రమము వున్నదని అందువలన స్థానికులందరూ ఆశ్రమము వీధిగా పిలుచుకొనుచున్నారనియు, అ యొక్క ప్రాంతమునకు రికార్డు ప్రకారము ఎటువంటి పేరు లేదని సంబంధిత శాఖ వారు తెలియచేసియున్నారు.

కావున, వారి యొక్క అభ్యర్ధన మేరకు డోర్ నెం.76-14-10/ఎ నుండి 76-14-223/7 వరకు “మేడిశెట్టి వెంకట సాయిబాబు వీధి” గా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.41, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

90/246- గుణదల డోర్ నెం.49-4/1-1 నుండి 49-4/1-39/1F వరకు గల రోడ్డును గుణదల – నున్న రోడ్డుకు ఏ విధమైన వీధి పేరు లేకపోవటము వలన స్థానికులు ఇబ్బందిపడుతున్నారు. 1వ డివిజన్ లో ఏ సమస్య వచ్చినా ముందుండే స్థానిక నాయకురాలు స్థానిక కార్పొరేటర్ “శ్రీమతి ఉద్దంటి సునీత సురేష్ మార్గ్” అని వీధి పేరు పెట్టవలసిందిగా స్థానిక ప్రజల కోరిక మేరకు కోరడమైనది.
(స్థానికుల సంతకముల జాబితా జతపరచడమైనది)

**<u>శ్రీ బాలి గోవిందు, 36వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.42, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

91/247- హనుమాన్ పేట డోర్ నెం.14-4-4 గల ఇంటి లో 25 సం.మల నుండి భీమన శ్రీనివాస్ రావు గారు నివాసం వుంటున్నారు. స్థానికులతో స్నేహ పూర్వకంగా మరియు Social Service కార్యక్రమం లో ముందు వుండే వ్యక్తి భీమన శ్రీనివాస రావు గారు పాత గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక వీధి డోర్ నెం.14-4-3 నుండి 14-4-8 వరకు గల వీధికి “కీ.శే. భీమన శ్రీనివాస రావు గారి వీధి” అని పేరు పెట్టవలసినదిగా స్థానిక కోరిక ప్రకారం కోరుచున్నాము.
(ఇందుతోపాటు స్థానిక నివాసస్తుల సంతకాలతో కూడిన లేఖను జతపరచడమైనది)

**<u>శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.43, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

92/248- 64వ డివిజన్ లోని శివారు ప్రాంతమైన పాత కుందావారి కండ్రిక లో అత్యధికముగా Only యాదవులు నివాసము వుండే ప్రాంతములోని వీధులకు ఎటువంటి పేర్లు లేనందున ఇంటి అడ్రస్సు ల నిమిత్తం యిబ్బంది కలుగుతుంది. అచ్చం యాదవులు నివాసము వుండే 14 వీధులకు స్థానిక ప్రజల అభీష్టం మేరకు యాదవుల బజార్ 1వ లైన్, 2వ లైన్, 3వ లైన్, 4వ లైన్, 5వ లైన్, 6వ లైన్, 7వ లైన్, 8వ లైన్, 9వ లైన్, 10వ లైన్, 11వ లైన్, 12వ లైన్, 13వ లైన్ మరియు 14వ లైన్ల వరకు అడ్రస్ లు ఈజీగా తెలుసుకొనేందుకు స్థానిక ప్రజల కోరిక మేరకు "యాదవుల బజార్ 1 నుండి 14వ లైన్ల" వరకు బోర్డు లు అమర్చవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
(యిందుతో పాటుగా స్థానిక నివాసితుల యొక్క డోర్ నెంబర్లు మరియు సంతకాలతో కూడిన లేఖలను జతపరచడమైనది.

**<u>శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.44, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

93/249- 64వ డివిజన్ లోని కీర్తిశేషులు పల్లోతు బుచ్చయ్య గారు సమితి ప్రెసిడెంట్ గా ఆనాటి స్థానిక ప్రజా ప్రతినిధిగా ప్రజల అవసరాల కొరకు అనగా త్రాగు నీరు, రోడ్లు, కరెంటు మరియు లైబ్రరీ, ప్రాథమిక ఉన్నత పాఠశాల నిర్మాణాలకు కావలసిన స్థలాలను విరాళంగా యిచ్చియున్నారు. కావున, వారి సేవలకు గుర్తుగా స్థానిక ప్రజల కోరిక మేరకు డోర్ నెం.78-9-19 నుండి 78-4-43 వరకు మరియు 78-9-20 నుండి 78-9-3 వరకు ఉన్నటువంటి వీధికి "కీర్తిశేషులు పల్లోతు బుచ్చయ్య వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను. దీనితోపాటు పై ప్రాంతములోని స్థానిక నివాసితుల యొక్క సంతకములతో కూడిన లేఖను జతపరచడమైనది.

**<u>శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.45, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

94/250- 24వ డివిజన్ పరిధిలో లేబర్ ఆఫీస్ ప్రక్క సందు డోర్ నెం.33-8-1 నుండి 33-8-4 వరకు మరియు డోర్ నెం.33-8-26 నుండి 33-8-31 వరకు వున్న వీధికి ఏ విధమైన పేరు లేకపోవటం వలన స్థానికులు ఇబ్బంది పడుచున్నారు. గత 40 సం.ము ల నుండి స్థానికంగా ఉంటున్న "ఉద్దంటి వారి వీధి" పేరు ప్రతిపాదించవలసినదిగా స్థానికులు కోరటం జరిగినది.
(స్థానిక నివాసితుల యొక్క సంతకములతో కూడిన లేఖను జతపరచడమైనది.)

**<u>శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.48, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

95/251- గత 40 సంవత్సరముల నుండి రాణిగారి తోటలో అనేక సేవా కార్యక్రమములు చేయుచున్న కోలా వెంకటయ్య గారి పేరు మీద డోర్ నెం.41-28-94 నుండి 41-28-143 వరకు గల వీధికి "కోలా వెంకటయ్య గారి వీధి" గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(దీనితోపాటు స్థానికుల జాబితాను జతపరచడమైనది)

**<u>శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.49, తేది.01-09-2025 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

96/252- 17వ డివిజన్ లో పరిమళ హాస్పిటల్ ప్రక్కన జిమ్ బిల్డింగ్ కట్టించడం జరిగినది. జిమ్ బిల్డింగ్ లో పరికరాలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

***రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ :***

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.27, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

97/253- 23వ డివిజన్ సూర్యారావు పేట నందు కొన్ని రోడ్లు బాగా గుంటలుపడి స్థానికులకు చాలా ఇబ్బందిగా వుంది. కావున, వీటికి కొత్త సి.సి. రోడ్లు వేయవలసినదిగా కోరుచున్నాను.

సి.సి. రోడ్లు వేయవలసిన రోడ్లు :

1. వేమూరు వారి స్ట్రీట్ కి నరసింహ రావు నాయుడు వీధి నుండి రోడ్డు చివరి వరకు షుమారుగా 70 మీటర్ల వరకు.
2. బోయపాటి వారి వీధికి కొత్త సి.సి. రోడ్డు డోర్నకల్ రోడ్డు నుండి పీసపాటి వారి వీధి వరకు 120 మీటర్ల రోడ్డు.
3. సూర్యనారాయణ వీధికి కొత్త సి.సి. రోడ్డు - నరసింహ రావు నాయుడు వీధి దగ్గర నుండి గోవిందరాజుల నాయుడు వీధి వరకు షుమారుగా 110 మీటర్లు.

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.123, తేది: 24-06-2025 నందు రోడ్లు, భవనముల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది).

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.31, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

98/254- 9వ డివిజన్ లోని నల్లూరి వెంకట రత్నం మాష్టారు వీధి పల్లంలో వుండి నీరు నిలబడి అధ్వాన్నముగా వున్నది, రోడ్డు కూడా బాగా పాడైపోయినది. కావున, రోడ్డు మరియు డ్రైనేజి వేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ తీర్మానముల నెం.32 & 44 ; తేది.02-09-2025 నందు మరియు మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.11, తేది.01-09-2025 నందు ప్రవేశపెట్టగా ఆమోదించుచూ అంచనాలతో కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

99/255- 15వ డివిజన్ లోని గాంధీ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు పూర్తి చేసిన వెంటనే సదరు వీధిని మెరక చేసి " సి.సి." రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.33, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

100/256- 15వ డివిజన్ లోని రజిత్ భార్గవ రోడ్డు నుండి బరియల్ గ్రౌండ్ వరకు పాత డ్రైయిన్స్ మెరక చేసి "బి.టి " రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.34, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

101/257- 15వ డివిజన్ నందలి రుద్రభూమి రోడ్డు నుండి క్రిష్టియన్ బరియల్ గ్రౌండ్ వరకు "బి.టి." రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.35, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

102/258- 15వ డివిజన్ ఆళ్ళ చెల్లారావు రోడ్డునకు ర్యాంప్ లు మెరక చేసి "సి.సి." రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.36, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

103/259- 15వ డివిజన్ రజిత్ భార్గవ రోడ్డులో ఉన్న ఆంజనేయ స్వామి గుడి ఎదుట వీధి నుండి పుట్ట రోడ్డు వరకు "సి.సి." రోడ్డు మరియు సైడ్ డ్రైయిన్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ తాటిపర్తి కొండా రెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.37, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

104/260- 22వ డివిజన్ లో స్వర్గపురి రోడ్డు లో సంవత్సర కాలం క్రితం వాటర్ పైపు లైన్ కోసం రోడ్డు మొత్తం ఒక సైడ్ త్రవ్వడం జరిగింది. వర్క్ పూర్తి అయినా ఇప్పటివరకు రోడ్డు కు ప్యాచ్ వర్క్ చేయలేదు. వర్షాకాలం రావడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ తాటిపర్తి కొండా రెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.38, తేది.02-09-2025 నందు పేవర్ బ్లాక్స్ ఏర్పాటు చేయుటకు ఆమోదించుచూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

105/261- 22వ డివిజన్ లో (U.P.H.C) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలదు. డివిజన్ లోని స్థానికులు ఈ ఆరోగ్య కేంద్రంలో సేవలు వినియోగించుకొంటారు. హాస్పిటల్ ముందు భాగంలో వర్షం నీటి నిల్వల వల్ల చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. హాస్పటల్ ముందు భాగంలో "సి.సి." లేదా ప్లేవర్ బ్లాక్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ తాటిపర్తి కొండా రెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.39, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

106/262- 22వ డివిజన్ లోని ఆనంద భవన్ రోడ్డు లో పాత రోడ్డు బాగా లోతట్టు అవ్వడం వలన డ్రైనేజి వాటర్ మరియు వర్షం నీరు నిలబడటం వలన ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారు. కావున ఆనంద్ భవన్ రోడ్డు నూతన సి.సి. రోడ్డు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.40, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

107/263- 15వ డివిజన్ రజిత్ భార్గవ్ వీధి నుండి ఆంజనేయస్వామి గుడి రోడ్డు చివరి వరకు బి.టి రోడ్డు మరియు సైడ్ డ్రెయిన్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.41, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

108/264- అయోధ్యనగర్ సి.కె. రెడ్డి రోడ్డు నందు పెట్రోల్ బంకు ఎదురుగా గల డివైడర్ ను దారి కొరకు పగులగొట్టినారు. అది ప్రమాదాలకు తావిస్తుందనే ఉద్దేశ్యంతో వెంటనే దానిని సిమెంటు బారికేడ్స్ తో మూసివేయడం జరిగింది. పగులగొట్టిన స్థానంలో క్రొత్త డివైడర్ ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.42, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

109/265- అయోధ్యనగర్ శారదా స్కూల్ ఏరియా వెంకటేశ్వర స్వామి వీధి యందు రామలింగేశ్వర పేట పింగళివారి వీధి యందు, 4వ లైన్ కుడి వైపున సైడ్ కాలువలు పూడిపోయి నీరు పోవుటకు వీలు లేకుండా వున్నది. కావున, బాగున్నచోట సరిచేసి, కాలువలు లేనిచోట కొత్త కాలువ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.43, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

110/266- శాంతినగర్ "0" లైన్ నందు వర్షం వచ్చినప్పుడు, కాలువలు నిండినపుడు రోడ్డు పల్లముగా ఉండుట వలన రోడ్డు మీద నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగానూ, దుర్వాసన వచ్చుచున్నది. రోడ్డు కూడా గుంతలుపడి పాడైపోయినది. కావున, పల్లముగా ఉన్నంత వరకు రోడ్డు ఎత్తు పెంచి, కొత్త రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. కార్పొరేటర్ కు కేటాయించిన నిధుల నుండి వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.45, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

111/267- 7వ డివిజన్ బాడవపేట లోని కొన్ని చోట్ల రోడ్లు బాగా కృంగి పోవడం వలన చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ బాగా మునిగిపోతున్నాయి. కాబట్టి అధికారులు పరిశీలించి నూతన రోడ్లు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.46, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

112/268- 7వ డివిజన్ లోని మొగల్ రాజపురం లోని ఆటో స్టాండ్ రోడ్డును నూతనంగా నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.47, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

113/269- 7వ డివిజన్ నెహ్రూ నగర్ అంబేద్కర్ స్ట్రీట్ నందు నూతనంగా రోడ్డు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.48, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

114/270- 7వ డివిజన్ లోని కనుమూరి దేవానందం వీధిలో ఎడతెరపని వర్షాలు పడటం వలన రోడ్డు పాడైపోయి గుంతలు ఏర్పడినవి. కావున అధికారులు పరిశీలించి నూతనంగా రోడ్డును నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.49, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

115/271- 30వ డివిజన్ దావు బుచ్చయ్య కాలనీ ప్రాంతములో నివాస గృహములు పెరిగినందున వాడుక నీరు పోవుటకు ఇబ్బంది అవుతున్నది. కావున నూతనంగా సైడ్ డ్రెయిన్స్ నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.50, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

116/272- 30వ డివిజన్ జి.వి.ఆర్. నగర్ కాలనీ ప్రాంతములో నివాస గృహములు పెరిగినందున వాడుక నీరు పోవుటకు ఇబ్బంది అవుతుంది. కావున సైడ్ డ్రెయిన్స్ కట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.51, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

117/273- 43వ డివిజన్ పరిధిలో గల ఊర్మిళా సుబ్బారావు నగర్ మెయిన్ రోడ్ లో గల అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మాణము దాదాపు 85 శాతము పూర్తి అయినది. సుమారు 15 శాతం మిగిలిన అవుట్ ఫాల్ డ్రెయిన్ బాలన్స్ ఉంది. దానిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వెంటనే వాడుకలోనికి తీసుకురావాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.52, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

118/274- 43వ డివిజన్ లో గల యక్కంటి దశరధరామిరెడ్డి గారి వీధి రోడ్డు డౌన్ లో ఉండటము వలన చిన్నపాటి వర్షాలకు మునిగిపోతుంది. ఆ వీధిలో నివశిస్తున్న ప్రజల విజ్ఞప్తి మేరకు ఆ రోడ్డు ఎత్తు పెంచి కొత్త రోడ్డు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.53, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

119/275- 9వ డివిజన్ బెంజి సర్కిల్ దగ్గర ఉన్నటువంటి ఆంజనేయస్వామి గుడి వెనుక ఉన్న సర్వీస్ రోడ్డు గోతులు పడిఉన్నాయి. వర్షం పడినప్పుడు నీరు నిలిచిపోయి ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కనుక ఈ రోడ్డుకు సంబంధించిన చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.54, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

120/276- 9వ డివిజన్ లోని సుమలత అపార్టుమెంటు ప్రక్కన ఉన్న కల్వర్ట్ పాడైపోయింది. కనుక ఆ కల్వర్ట్ స్థానంలో కొత్త కల్వర్ట్ ను నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.55, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

121/277- 7వ డివిజన్ లోని ఉడుముల రామారావు వీధిలో సిమెంట్ రోడ్డు వేసి చాలా సంవత్సరములు అవటం వలన రోడ్డు బాగా కృంగిపోయినది. కావున, కొత్తగా సిమెంట్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.57, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

122/278- 17వ డివిజన్ తారక రామానగర్ 3వ రోడ్డు 100 మీటర్లు గత వర్షాల వలన నీరు వచ్చి పాడైపోయినది. అదే విధంగా నాంచారయ్య చర్చి రోడ్డుకు 100 మీటర్లు సి.సి. రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పుప్పాల నరస కుమారి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.58, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :**

123/279- 21వ డివిజన్ బాబూరావు వీధి నందు పైపు లైన్ల కొరకు రోడ్లు త్రవ్వి పూడ్చినారు. సదరు రోడ్లు బాగా పాడైపోయినవి. స్థానికులు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి పుప్పాల నరస కుమారి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.59, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

124/280- 21వ డివిజన్ కొల్లా వారి వీధి నందలి రోడ్లు గతుకులు బాగా ఎక్కువగా ఉండుట వలన స్థానిక ప్రజలు చాలా యిబ్బంది పడుచున్నారు. కావున, రోడ్లు త్వరగా వేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ, 39వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.60, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

125/281- 39వ డివిజన్ లోని శంకర మఠం వీధి ఆ ప్రాంతములోని మిగతా రోడ్లు కన్నా పల్లముగా ఉండుట వలన వర్షపు నీరు నిలిచి మరియు డ్రైనేజి నీరు సరిగా ప్రవహించక పోవడం వలన ప్రజలు తీవ్ర యిబ్బందులు పడుచున్నారు. కావున, సదరు వీధికి నూతన సి.సి. రోడ్డు వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & సి.పి.ఐ. (యం) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.61, తేది.02-09-2025 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారికి రిఫర్ చేయడమైనది :</u>**

126/282- 50వ డివిజన్ 170 సచివాలయం పరిధిలో వున్న మహాత్మా గాంధీ మినీ క్లాత్ మార్కెట్ రేకుల షెడ్డులో వున్నవి. దీనికి పక్కా భవనము ఆర్.సి.సి. జి+1 శ్లాబ్ తో వేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు,
ఫ్లోర్ లీడర్ గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda –U/s. 88(J) for the Council Meeting Dt.16-09-2025.**

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

127/283- డివిజన్ లలో పారిశుధ్య కార్మికుల సంఖ్య తక్కువగా ఉన్నది. ఈ సమస్య ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్నది. కావున పెరిగిన పని నేపధ్యంలో కార్మికులను అవసరమైన చోట వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

128/284- VMC లో ఖాళీగా ఉన్న అధికారుల స్థానంలో ఇన్ ఛార్జీలను కాకుండా Regular అధికారులను నియమించే విధంగా MA&UD Department ను కోరాలని కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

129/285- VMC కి అన్ని డిపార్టుమెంటుల నుండి రావలసిన మొండి బకాయిలను వసూలు చేసే విధముగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

130/286- VMC కి ఉప గణాంక అధికారి పోష్టును (D.S.O) భర్తీ చేయాలని కోరుతూ అలాగే స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టు (S.O) ను వెంటనే మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

131/287- 8వ డివిజన్ లోకి 7వ డివిజన్ కొండ పైన నుండి వచ్చు వర్షపు నీటివలన మదర్ థెరిస్సా రోడ్డు, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు, సిద్ధార్ధ పబ్లిక్ స్కూల్ రోడ్డు, పాత '5' వ రూట్ మొత్తము మునుగుచున్నది. కావున కొండ మీద నుండి వచ్చు నీరు divert చేసి BSRK School వైపు నుండి బందరు రోడ్డు కి మళ్ళించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

132/288- గౌరవ సుప్రీమ్ కోర్టు గైడ్ లైన్స్ ప్రకారము వీధి కుక్కల నియంత్రణ మరియు రేబిస్ వ్యాధి కుక్కలపై చర్యలు మరియు రోడ్డు సైడ్ కుక్కలకు ఆహారము ఏర్పాటు చేసే వారిపై నియంత్రించే విధముగా చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

133/289- మేరీ స్టెల్లా కాలేజీ వారి బిల్డింగులకు UGD, Drainage కనెక్షన్ ఇవ్వలేదు. ఇప్పటికీ చాలాసార్లు ప్రతిపాదన పెట్టినా పని జరుగుట లేదు కావున, వెంటనే వారికి కొత్త UGD main line వేసి, సాయిబాబా గుడి వరకు extension వేసి college వారికి తగు సౌకర్యము కలిగించవలసినదిగా College Principal గారు అడిగియున్నారు. కాబట్టి వెంటనే Main trunk line వేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

134/290- 10వ వార్డులో టీచర్స్ కాలనీ లో గల Funtimes Club road, 80 అడుగుల రోడ్డులో 4 రోడ్ల జంక్షన్ లో Highmast Light వేయించమని కాలనీ వారు అడుగుతున్నారు. దీనివల్ల ఈ రోడ్డు బ్యూటిఫికేషన్ వల్ల ఇంకా ఎక్కువగా development జరుగుతుందని భావిస్తున్నారు. అలాగే ఈ రోడ్డులోని ర్యాంపులను కూడా కొట్టివేసి, రోడ్డు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని ప్రతిపాదిస్తున్నాను.

135/291- 10వ వార్డు లోని పార్కులు చాలా వరకు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. పిచ్చి గడ్డి పెరిగిపోయి, పిల్లల ఆటవస్తువులన్నీ పాడయిపోయి కేవలం గేటుకి తాళాలు వేసి ఉంటున్నాయి. స్థానికులు అందరికీ వీలుగా ఈ పార్కులను బాగు చేయించి వాడుకోవటానికి వీలుగా చేయించమని మరియు గోడలకు రంగులు వేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

| | | |
|---|---|---|
| New Postal colony | -- | గుమ్మడి కళ్యాణ చక్రవర్తి పార్కు |
| భద్రయ్య నగర్ | -- | గురే లక్ష్మీపతి పార్కు |
| RTC colony | -- | శ్రీ దోనవల్లి రామచంద్రరావు పార్కు |
| Teachers colony | -- | వేమూరి సుందర రామయ్య పార్కు. |

136/292- 10వ వార్డు లోని బెంజి సర్కిల్ నుండి NTR సర్కిల్ వరకు గల నేషనల్ Highway ప్రక్కనే చాలా రెసిడెన్షియల్ కమర్షియల్ బిల్డింగులు కలవు. వీటి అన్నిటికీ మంచినీటి సప్లై లేక చాలా ఇబ్బంది ఉండుట వలన వెంటనే మంచినీటి కనెక్షన్లు ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

137/293- 10వ వార్డు లోని నిర్మలా కాన్వెంటు రోడ్డు నుండి వాసవ్య నగరు వద్ద నుండి వర్కుమెన్ పేట, భద్రయ్య నగర్ వరకు త్రాగునీటి కనెక్షన్లు లేక అక్కడి వారందరికీ చాలా ఇబ్బందిగా ఉంటున్నది. వెంటనే వీరికి త్రాగునీరు సప్లై ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

138/294- 49వ డివిజన్ పెద్దిరాజు వీధి జగుపిళ్ళ రామారావు వీధి కొండ ప్రాంతంలో ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి నివాసాల మీద పడటం వలన ప్రజలు చాలా నష్టపోతున్నారు. కావున త్వరితగతిన కొండ పై భాగాన రిటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

139/295- 33వ డివిజన్ ప్రజలకు గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ లో స్థలం ఇచ్చి కొంతమంది 35,000 రూపాయలు కూడా కట్టడం జరిగింది. కొంతమంది డబ్బు కట్టలేక కట్టలేదు. వారికి ప్రభుత్వమే తమకు కట్టి ఇవ్వవలసినదిగా అప్పుడు అధికారులకు చెప్పడం జరిగింది. కావున ఆ ఇళ్ళ స్థలము విషయం మీద వివరములు తెలియచేస్తూ పూర్తి అయిన మరియు స్వంతంగా కట్టుకునే వాళ్లకు లేదా ప్రభుత్వము కట్టి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

140/296- విజయవాడ నగరంలో Estate Section VMC ద్వారా అద్దెకు ఇచ్చే shops అద్దె వసూలు చేసే సమయంలో D.D లు మరియు నగదు చాలా గోల్ మాల్ జరిగినట్లు నాకు ప్రజా ఫిర్యాదుల చైర్మన్ గా complaint వచ్చింది. దీనికి సంబంధించి అసలు Estate Sectionలో జరుగుతున్న లావాదేవీలు పైన పూర్తిగా విచారణ చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :</u>**

141/297- నగరపాలక సంస్థ పరిధిలో 5 లక్షల లోపు విలువైన "నామినేషన్" (వర్క్స్) పనులు కాంట్రాక్టర్లకు ఇచ్చినప్పుడు వాటి మీద పనులు పూర్తి అయ్యే వరకు జాగ్రత్తలు తీసుకొని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా అధికారులు పనులు పూర్తి చేయించాలని ప్రతిపాదించుచున్నాను.

142/298- గతంలో ఆమోదం కోసం పరిగణించబడిన "విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని ఇంజనీరింగ్ పనులకు 3వ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీ నియామకం" అనే ప్రతిపాదనను ఇప్పుడు కౌన్సిల్ లో రద్దు చేయడానికి నేను మీ దృష్టికి తీసుకురావలనుకుంటున్నాను.

రద్దును కౌన్సిల్ కార్యాకలాపాలలో నమోదు చేయడానికి మరియు వర్తించే నియమాలు మరియు విధానాల ప్రకారం తదుపరి అవసరమైన చర్యను ప్రారంభించడానికి ఈ కమ్యూనికేషన్ ను మీ ఆమోదం కోసం సమర్పించబడుతోంది.

పైన పేర్కొన్న టెండర్ ను మెస్సర్స్ మంగళం కన్సల్టెన్సీ, హైదరాబాద్ కు అప్పగించారని అయితే, వివరణాత్మక పరిశీలనలో, ఈ క్రింది తీవ్రమైన వ్యత్యాసాలు మరియు విధానపరమైన ఉల్లంఘనలు గమనించబడ్డాయి:

**1) చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ సమర్పించకవడం:** 1952 చట్టం ప్రకారం చట్టబద్ధమైన అవసరాల ప్రకారం, పాల్గొనే అన్ని ఏజెన్సీలు చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ను సమర్పించాలి. అవార్డు పొందిన ఏజెన్సీ ఈ ముఖ్యమైన అవసరాన్ని పాటించడంలో విఫలమైంది.

**2) కొనసాగుతున్న దర్యాప్తు :** నకిలీ సర్టిఫికేట్ సమర్పించడం గురించి హైదరాబాద్ వాటర్ బోర్డు మంగళం కన్సల్టెన్సీ పై చురుకైన విచారణ జరుగుతోంది, ఇది ఏజెన్సీ విశ్వసనీయత గురించి తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తుతుంది.

**3) టెండర్ బిడ్ చెల్లుబాటు వ్యవధిలో లోపం :**
బిడ్ చెల్లుబాటును మొదట 90 రోజులుగా నిర్ణయించారు. అయితే, ప్రక్రియను ఖరారు చేయకుండానే 180 రోజులకు పైగా గడిచిపోయాయి, తద్వారా నిర్దేశించిన సమయపాలనలను ఉల్లఘించి బిడ్ చెల్లదు.

పైన పేర్కొన్న కీలకమైన ఉల్లంఘనల దృష్ట్యా, పారదర్శకత మరియు విధానపరమైన సమగ్రతను కాపాడుకునే ఆసక్తితో, ప్రస్తుత టెండర్ అవార్డును వెంటనే రద్దు చేయాలని మరియు సరైన మరియు పారదర్శక పద్ధతిలో కొత్త టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు :</u>**

143/299- 58వ డివిజన్ కృష్ణా హోటల్ సెంటర్, YSR కాలనీ, K.L రావు రోడ్డు, P&T కాలనీ పాదిఖానా ఏరియాలో డ్రైన్స్ రిపేరు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

144/300- సింగ్ నగర్ ప్రాంతము క్రింద 8 డివిజన్ లకు కలిపి ఒక మలేరియా డివిజన్ ఉన్నది. ఈ డివిజన్ క్రింద ఉన్న ఫాగింగ్ పరికరములు మరియు సిబ్బంది కొరత కారణంగా ఫాగింగ్ మరియు దోమల నియంత్రణ సరిగా లేదు. ఈ 8 డివిజన్ లు రోజు రోజుకీ విస్తీర్ణం పెరుగుచున్నవి. కావున సిబ్బందిని పెంచి యంత్రముల సామర్ధ్యము కూడా పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

145/301- 58వ డివిజన్ విస్తీర్ణంలో చాలా పెద్దది. దానికి తగు విధంగా శానిటరీ వర్కర్స్ లేరు. కావున వర్కర్స్ ను పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

146/302- సింగ్ నగర్ ఫ్లై-ఓవర్ దిగువున ఉన్న ఈగల్ ఫర్నిచర్ వెనుక భాగం రాజేశ్వరి బార్ మధ్య నున్న రోడ్డు నందమూరి నగర్ సెంటర్ వరకు CC రోడ్డు మరియు మధ్యలో కొంత భాగం UGD లైన్ వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

147/303- తెలుగు సినీ రంగానికే వన్నె తెచ్చి సినిమా రంగ ప్రారంభదశలో హీరోయిన్ గా (కీలుగుఱ్ఱం) విజయవాడ వాసిగా కీర్తి ప్రతిష్ఠలు గాంచిన సినీ రంగ స్థల నటిగా పేరు తెచ్చిన కీర్తి శేషులు తెలుగు కనకం గారి విగ్రహం ప్రతిష్ఠ చేయవలసినదిగా కోరుచున్నాను. ఈ ప్రతిపాదన 2014-19 లో కౌన్సిల్ నందు తీర్మానించడం జరిగింది. కానీ అమలు కాలేదు. కానీ ఇప్పుడు అనుమతిస్తే సమతా సేవా సమితి వారు construct చేస్తామని తెలియపర్చారు. కనుక ఆమోదించి స్థలం కేటాయించవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**<u>శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

148/304- 27వ డివిజన్ లోని బావాజీ పేట 4వ అడ్డ రోడ్డు పల్లంగా ఉండుట వలన వర్షాలు వచ్చినపుడు నీటితో మునిగిపోతున్నది.

సదరు వీధిని మెరక చేసి CC రోడ్డు వేయవలసినదిగా కౌన్సిల్ ద్వారా తెలియపరచటం జరిగినది. ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

కావున వెంటనే సదరు వీధికి CC రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన :</u>**

149/305- మన విజయవాడ నగరపాలక సంస్థలో 25 సం.లుగా పని చేయుచున్న N.M.R వర్కర్ల జీవితం మరీ అధ్వాన్నంగా వున్నది.

మన కార్పోరేషన్ వారు N.M.R లను పర్మినెంట్ చేయలేకపోయినారు. వారి యొక్క విన్నపములను దృష్టినందుంచుకొని గతంలో పరిపాలించిన వారు ఉద్యోగుల భద్రత దృష్టినందుంచుకొని "మినిమమ్ టైమ్ స్కేల్ N.M.R లుగా గుర్తింపు ఇచ్చినది."

టైమ్ స్కేల్ N.M.R లుగా వున్న కొంతమంది పలుమార్లు కోర్టులకు ఇంక్రిమెంట్స్ మరియు H.R.A కోసం వెళ్ళగా కోర్టు మెట్లు తొక్కిన వారికి మాత్రమే ఇంక్రిమెంట్స్ మరియు H.R.A ఇవ్వవలసినదిగా తీర్పు ఇచ్చినది.

సదరు తీర్పును దృష్టినందుంచుకొని ప్రభుత్వం G.O.Ms.No.151, dt.31-07-2025న ఇచ్చినది.

ఆర్థిక స్తోమత లేనివారు కోర్టును ఆశ్రయించలేక పోయినారు. మానవతా దృష్టితో అర్హులైన వారికి కూడా ఇంక్రిమెంట్స్ మరియు H.R.A ఇవ్వవలసినదిగా ప్రభుత్వము వారి దృష్టికి తీసుకొని వెళ్ళవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ది.16-09-2025 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>**

***

150/306- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 43వ డివిజన్ నందు గల ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్డు మరియు బైపాస్ రోడ్డు జంక్షన్ నకు క్రాస్ కల్వర్ట్ నిర్మించవలసినదిగా గౌరవ సభ్యులు రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ CR.No.MC/2025-26/45, తేది.24-06-2025 న ఆమోదించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.62,00,000/-లు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ నందు గల ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్డు మరియు కరెంట్ ఆఫీస్ రోడ్ డ్రైన్లను కలుపుతూ బైపాస్ రోడ్డు జంక్షన్ నకు సింగిల్ సెల్ బాక్స్ కల్వర్ట్ నిర్మించుట. | 62.00 |
| | మొత్తము | 62.00 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.62,00,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-114276/2025)

151/307- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్ 1-పరిధిలోని 43వ డివిజన్ నందు గల క్రాంబే రోడ్డు మరియు మరియు ఊర్మిళ సుబ్బారావు నగర్ డ్రైన్లను కలుపుతూ బైపాస్ రోడ్డు జంక్షన్ నందు కల్వర్ట్ నిర్మించవలసినదిగా గౌరవ సభ్యులు రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ CR.No.MC/2025-26/44, తేది 24-06-2025 న ఆమోదించి ఉన్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.62,00,000/- లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ నందు గల క్రాంబే రోడ్డు మరియు ఊర్మిళా సుబ్బారావు నగర్ డ్రైన్లను కలుపుతు బైపాస్ రోడ్డు జంక్షన్ నందు సింగిల్ సెల్ బాక్స్ కల్వర్ట్ నిర్మించుట. | 62.00 |
| | మొత్తము | 62.00 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.62,00,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-114278/2025)

152/308- కమీషనర్ మరియు డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి Circular No.Roc.No. 22/12/2021/I dated 2.05.2022 నందు APMDP వారి ద్వారా 1000 Nos. Mobile Payment Terminals రాష్ట్రంలోని 110 ULBలకు గతంలో M/s. Digit Secure Private Limited వారి ద్వారా అందజేయడం జరిగినది. అందుకు సంబంధించిన పరిపాలన ఆమోదమును GO.Rt. No.216, dated 08-4-2022 నందు Rs.2.16Crsకు ఇచ్చియున్నారు. అందుకు పురపాలక కమిషనర్లకు వారికి పంపించిన Mobile Payment Terminalsకు సంబందించిన మొత్తమును CDMA వారి Accountకు జమచేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కమీషనర్ మరియు డైరెక్టర్ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు తెలియజేసిఉన్నారు.

అందుపై సదరు సంస్థకు Rs.1,65,47,126/- నగదు చెల్లించని కారణంగా సంస్థ వారు Micro & Small Enterprises Facilitation Council (MSEFC), Rangareddy Region, Under Section 18(1) of the Micro Small and Medium Enterprise Development Act, 2006 (ACT 27 of 2006) ప్రకారం సదరు మొత్తమును చెల్లించవలసిందిగా కోరుచూ కేసు దాఖలుచేసిన దానిపై MSEFC వారు ది.11.04.2025 నందు వడ్డీతో కలిపి సదరు సంస్థ వారికి Rs.5,63,54,022/-లు తక్షణమే చెల్లించవలసినదిగా కోరుచూ అవార్డు జారీచేసి యున్నారు.

అందుపై కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు పంపిన జాబితాయందలి విజయవాడనగరపాలసంస్థకు సంబంధించి 74 Mobile Payment Terminalsకు సంబంధించి Rs.76,79,922/-లను తక్షణమే CDMA Accountకు Court వారి ఆదేశంల ప్రకారం అత్యవసరముగా జమ చేయవలసి ఉన్నందున సదరు మొత్తం కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి Accountకు జమచేసిన దానిపై ఆఫీస్ వారు తీసుసుకున్న చర్యలను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ (వాసిన ఆఫీస్ సూచన చదవడమైనది.
(Rc. Voice-111705/23)

153/309- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ (UBS) జి.ఓ.ఆర్.టి.నెం.753, తేది: 30.07.2025 సూచనల మేరకు 7 పట్టణాలలో "స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్" ఏర్పాటుకు అనుమతి మంజూరు చేసియున్నారు. అందులో విజయవాడ ఒక నగరముగా ఎంపికైనది.

దీనికి సంబంధించి, "విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్" నందు స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ఏర్పాటు చేయుటకు ప్రాజెక్ట్ అంచనా వ్యయము 40 షాపులకు గాను రూ.1.80 కోట్లు అనుమతి మంజూరు చేసియున్నారు. ఈ మొత్తము యొక్క నిధుల సర్దుబాటు ఈ క్రింది పట్టికలో సూచించడమైనది.

| S. No. | Name of the ULB | No. of Shops | Project Cost (Rs. In Cr.) | Funding Details (Rs. In Cr.) | | |
|---|---|---|---|---|---|---|
| | | | | ULB | SHG Bank Loans | MEMA (CBT) |
| 1 | Vijayawada | 40 | 1.80 | 1.16 | 0.60 | 0.04 |

**స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ప్రత్యేకతలు:**

- మాడ్యులర్ కంటైనర్ మోడల్ (40 – 200 దుకాణాలు)
- పైన కూర్చొని తినే సౌకర్యం.
- సౌరశక్తి (12.96 kWh/day ప్రతి కంటైనర్‌కి)
- ప్రకటన స్థలాలు
- ఉచిత వై-ఫై జోన్
- డిజిటల్ ఇంటిగ్రేషన్
- భద్రతా సౌకర్యాలు

**ప్రధాన ఉద్దేశాలు:**

☑ పర్యావరణహిత మౌలిక వసతులతో **సుస్థిర అభివృద్ధి**
☑ పట్టణ రద్దీ తగ్గించి, **క్రమబద్ధమైన వ్యాపారం**
☑ డిజిటల్ సాధనాలతో **విక్రేతలకు ఆధునిక సౌకర్యాలు**
☑ శుభ్రమైన, సురక్షితమైన, అందుబాటులో ఉన్న **వాణిజ్య ప్రదేశాలు**
☑ మహిళలు, వెనుకబడిన వర్గాలు, వికలాంగులకి **ప్రాధాన్యత**

**లబ్ధిదారుల ఎంపిక విధానం:**

◈ అర్హత:

- 18 ఏళ్లు పైబడిన వారు
- సంబంధిత పట్టణంలో స్ట్రీట్ వెండర్‌గా నమోదు
- మున్సిపల్ కమిషనర్ జారీ చేసిన వెండింగ్ కార్డు & సర్టిఫికెట్ కలిగి ఉండాలి
- టౌన్ వెండింగ్ కమిటీ సిఫారసు

◈ ప్రక్రియ:

- విస్తృత ప్రచారం
- దరఖాస్తుల సేకరణ & పరిశీలన
- సోషల్ ఆడిట్ & తుది జాబితా
- టౌన్ వెండింగ్ కమిటీ ద్వారా దుకాణాల కేటాయింపు (లాటరీ పద్ధతి)
- రుణ సౌకర్యాల కోసం బృందాల ఏర్పాటు

**నిధుల విభజన:**

- **ULB (పట్టణ స్థానిక సంస్థలు):** భూమి, మౌలిక వసతులు, సౌర ప్యానెల్లు ఏర్పాటు మరియు నిర్వాహన.
- **బ్యాంకులు:** రుణ సౌకర్యం (SEP Loans)
- **MEPMA:** శిక్షణ, మార్కెట్ యాక్సెస్, మార్గదర్శకత్వం
- **ఇ-కామర్స్ భాగస్వామ్యం:** స్విగ్గీ, జొమాటో ద్వారా మార్కెట్ లింకేజెస్

**కీలక ఫలితాలు:**

- నెలవారీ అద్దె రాబడి
- డిజిటల్ ప్రకటనల ద్వారా ఆదాయం
- సౌరశక్తి ద్వారా ఆదాయం
- 2026 నాటికి దుకాణాల ఏర్పాటు → **స్థానిక ఆర్థికాభివృద్ధి & జీవన ప్రమాణాల మెరుగుదల**

ఈ విషయ నిమిత్తము సమర్పించునది ఏమి అనగా, P.O.UCD, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు NULM 2.O పైలట్ ప్రాజెక్ట్ స్కీం క్రింద నగరములో గల ఖాళీ ప్రదేశములను చీఫ్ సిటీ ప్లానర్ వారి ద్వారా 27 ప్రదేశములను గుర్తించియున్నారు. గుర్తించిన ప్రదేశములు యొక్క వివరములను SR/2025-26/80, తేది: 12-5-2025 ద్వారా స్థాయి సంఘం వారు ఆమోదించడమైనది. ఆమోదించిన అంశము నందు స్మార్ట్ స్ట్రీట్ (Street vending zone) ఏర్పాటు చేయుటకు గాను Sl.No.6 నందు ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్డు అన్నా క్యాంటీన్ ఎదురు

స్థలమును మరియు ఆవాసము లేని వారికి (Shelter for urban homeless) ఆర్టీసీ  వర్క్ షాప్ రోడ్డులో తాసిల్దారు వారి కార్యాలము ఎదురు స్థలము అని పేర్కొని యున్నారు.

కానీ, స్మార్ట్ స్ట్రీట్ కంటైనర్లు ఏర్పాటు చేయుటకు ఆమోదము తీసుకొనబడిన స్థలము కొలతల ప్రకారము అనుకూలముగా లేనందున కావున స్థలమును ఈ క్రింది విధముగా మార్చవలసి ఉన్నది.

| Sl. No. | Details of proposal | Extent | Survey Number | Ward Number | Available Location | Nature of site / Building | Classification VMC / Govt. | Street Name |
|---|---|---|---|---|---|---|---|---|
| 4 | Street Vending Zone (Smart Street) | 2550 sft 30’ X 85’ | NTS NO.128-Rev. Ward No - 1, Block No.3 | 40 | Christian Burrial Ground | Vacant site | VMC | Opp to west Thasildar Office, RTC Workshop Road |
| 6 | Shelter for Urban Homeless (SUH) | 10’ X 8’ each allotte e 50 No’s | RS No.30 Bhavani puram | 44 | Vidyadhar apuram | Vacant site | VMC | Opp to Anna Canteen, RTC Workshop Road |

పై స్థల మార్పును ఆమోదించుటకు మరియు ఆ స్థలమును 200 మీటర్ల పరిధిలో 40 షాపులు జి.ఓ.ఆర్.టి.నెం.753, తేది: 30.07.2025 నందు పొందుపరిచిన నియమముల ప్రకారము Rs.1.80 Cr. మొత్తముతో స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటు చేయుటకు మరియు ULB షేర్ నిమిత్తము Rs.1.16 Cr. నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి  చెల్లించుటకు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.E3.PD3(Parks)-116040/2025)

154/310-   ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి G.O.Ms.No.49, I&CAD (PW: Reforms) డిపార్ట్మెంట్, తేది.02-03-2009 ద్వారా ఏర్పాటు చేయబడిన బోర్డ్ ఆఫ్ చీఫ్ ఇంజనీర్స్ కమిటి (BOCE) వారు కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లకు **2025-26** సంవత్సరమునకు వర్తించు విధముగా నిర్ణయించినారు.

పిదప ఇంజనీర్-ఇన్-చీఫ్, జలవనరుల శాఖ వారు లెటర్ నెం. **ENC / IW / SE(P&M) / EE-1 / DEE-3 / AEE  / SoR 2025-26 / Vol.1 dt:30.06.2025**, **2025-26** సంవత్సరమును BOCE  వారు నిర్ణయించిన కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ రేట్లను వెబ్ సైట్ ద్వారా విడుదల చేసినారు.

కావున, పైన పేర్కొన్న చీఫ్ ఇంజనీర్స్ కమిటీ ప్రొసీడింగ్స్ ద్వారా నిర్ణయించిన కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ **2025-26** రేట్లను విజయవాడ నగరపాలకసంస్థ నందు చేపట్టు పనుల అంచనాలు తయారీ నందు వర్తింప చేయుటకు ముందస్తు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడం జరిగినది.
 (ఆర్.సి.సిఇ-116959/2020)

155/311-  విజయవాడ నగరపాలక సంస్థలోని ఇంజనీరింగ్ విభాగము నందు ఎలక్ట్రీషియన్, మెకానిక్, ఫిట్టర్, వాచ్ మెన్ మొత్తము **1110** మంది (APCOS) పనిచేయుచున్నారు.

ప్రస్తుతము,విజయవాడ నగరపాలక సంస్థ యందు ఎలక్ట్రీషియన్, మెకానిక్, ఫిట్టర్ మొత్తము క్యాటగిరి- II క్రింద **394** మంది మరియు వాచ్ మెన్ క్యాటగిరి - III క్రింద **716** (APCOS) ఇంజనీరింగ్ విభాగము నందు విధులు నిర్వహించుచున్నారు. ప్రస్తుతము జి.ఓ.యం.యస్.నెం.7 ఫైనాన్స్ (HR.I-Plg.& Policy) డిపార్టుమెంటు, తేదీ:17-01-2022

ప్రకారము క్యాటగిరి - II లోని ఎలక్ట్రీషియన్, మెకానిక్, ఫిట్టర్ (APCOS) లకు రూ.18,500/-లు మరియు క్యాటగిరి - III లోని వాచ్ మెన్ నకు రూ. 15,000/-ది:01-01-2022 నుండి మంజూరు కాబడి చెల్లించుట జరుగుచున్నది.

జి.ఓ.యం.యస్.నెం.124 MA&UD(D) డిపార్టుమెంటు, తేది:21-07-2025 ప్రకారము గవర్నమెంట్ వారు క్యాటగిరి-II ఎలక్ట్రీషియన్, మెకానిక్, ఫిట్టర్ లకు (APCOS) లకు రూ.18,500/-ల నుండి రూ.21,500/-లకు మరియు క్యాటగిరి-III నందు వాచ్ మెన్ నకు రూ.15,000/-ల నుండి రూ.18,500/-లు ది:21-07-2025 నుండి వేతనములు పెంపుదల చేయుటకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు జి.ఓ.యం.యస్.నెం.124 MA&UD(D) డిపార్టుమెంటు, తేది:21-07-2025 ప్రకారము పెరిగిన జీతముల మధ్య తేడా క్యాటగిరి-II వారికి రూ.3,000/-ల చొప్పున మరియు క్యాటగిరి-III వారికి రూ.3,500/- **394** మంది + **716** మందికి =1110 మందికి (APCOS)కు రూ. **రూ.3,42,98,400/-** /-లు (E.S.I & E.P.F)కలిపి చెల్లించవలసి ఉంది.

అందుపై,ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ నిబంధనల ప్రకారము విజయవాడ నగరపాలకసంస్థ ఇంజనీరింగ్ విభాగము నందు క్యాటగిరి-II మరియు క్యాటగిరి-III నందు పని చేయుచున్న**1110** (APCOS) ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.124 MA&UD(D) డిపార్టుమెంటు, తేది:21-07-2025 ప్రకారము ఈ క్రింది విధముగా చెల్లించవలసియున్నది. అందుకు తగిన వ్యయము ఈ క్రింద చూపబడినది.

| Sl. No. | Designation / Strength | Category | Existing Remuneration (Rs.) | Enhance Remuneration (Rs.) | Difference Remuneration (Rs.) |
|---|---|---|---|---|---|
| 1 | Electrician, Mechanic, Fitter | II | 18,500/- | 21,500/- | 3,000/- |
| 2 | Watchman | III | 15,000/- | 18,500/- | 3,500/- |
| A ) Total Gross Amount (Category-II) | | | 394 X 18,500/- = Rs.72,89,000/- Rs. 72,89,000X 12 Months = Rs. 8,74,68,000/- | 394 X 21,500/- = Rs.84,71,000/- 84,71,000 X 12 Months = Rs. 10,16,52,000/- | 394 X 3,000/- = Rs.11,82,000/- 11,82,000 X 8 Months = Rs. 94,56,000/- |
| B) Total Gross Amount (Category-III) | | | 716 X 15,000/- = Rs.1,07,40,000/- Rs. 1,07,40,000X 12 Months = Rs. 12,88,80,000/- | 716 X 18,500/- = Rs.1,32,46,000/- Rs. 1,32,46,000X 12 Months = Rs. 15,89,52,000/- | 716 X 3,500/- = Rs.25,06,000/- 25,06,000X 8 Months = Rs. 2,00,48,000/- |
| C) Add employer share for E.S.I @ 3.25%( Category-II) | | | 8,74,68,000 X 3.25% = 28,42,710/- | 10,16,52,000X 3.25% = Rs. 33,03,690/- | 94,56,000 X 3.25% = Rs.3,07,320/- |
| D) Add employer share for E.S.I @ 3.25%(Category-III) | | | Rs. 12,88,80,000/- X 3.25% = Rs.41,88,600/- | 15,89,52,000X 3.25% = Rs. 51,65,940/- | 2,00,48,000/- X 3.25% = Rs.6,51,560/- |
| E) Add employer share for E.P.F @ 13%( Category-II) | | | Rs.8,74,68,000/-X 13% = Rs.1,13,70,840/- | 10,16,52,000X 13% = Rs. 1,32,14,760/- | 94,56,000 X 13% = Rs.12,29,280/- |
| F) Add employer share for E.P.F @ 13%( Category-III) | | | Rs. 12,88,80,000/- X 13% = Rs.1,67,54,400/- | Rs. 15,89,52,000/- X 13% = Rs.2,06,63,760 | 2,00,48,000/- X 13% = Rs. 26,06,240/- |
| **Grand Total (A+B+C+D+E+F)** | | | **Rs. 25,15,04,550/-** | **Rs. 30,29,52,150/-** | **Rs. 3,42,98,400/-** |

కావున, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు పెంచిన వేతనము క్యాటగిరి-II & III లో ఉన్న మొత్తము **1110** మందికి (APCOS) ఒక్కొక్కరికి ప్రస్తుతం చెల్లించుచున్నరూ.18,500/-(క్యాటగిరి-II) + 15,000/-( క్యాటగిరి-III) లకు మంజూరు చేసిన క్రొత్త జీతము రూ.21,500/- + రూ.18,500/-ల మధ్య తేడా రూ.3,000/-లు + రూ.3,500/-లు చొప్పున **ది. 21-07-2025 నుండి చెల్లించుటకు**, అందులకు 2025-2026 ఆర్ధిక సంవత్సరమునకు అదనముగా అగు వ్యయము **రూ.3,42,98,400/-** లు చొప్పున చెల్లించుటకును పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు, సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు ఆమోదము కోరుచూ మరియు సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులను రికార్డు నిమిత్తము ఆఫీసు ముందు ఉంచిన సూచనను చదవడమైనది.

(Rc.CE -106605/2025)

156/312- ది.20-08-2025 న గల శ్రీయుత కలెక్టర్ & డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, ఎన్.టి.ఆర్ జిల్లా వారు లేఖ నెంబరు:REV02-LAND0ALN(ALN)/46/2024-LAND-1 ద్వారా ది డైరెక్టర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నై వారు వారి లేఖ ద్వారా వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికగా విజయవాడ నందు పటమటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రాంగణంలో ఉన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, AP ఎక్స్‌టెన్షన్ సెంటర్ శాశ్వత భవనం నిర్మాణం కోసం R.S.No.5/2బి లో 6000 చదరపు అడుగుల (ఎ. 0.1378 సెంట్లు) భూమిని కేటాయించాలని కోరియున్నారనియూ మరియు సదరు భూమిపై విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు విజయవాడ తూర్పు మండల తహశీల్దార్ గారి నివేదికలో R.S.No.5/6 లో ఎ. 0.06 సెంట్లు మరియు R.S.No.6/3లో ఎ.0.07 ½ సెంట్లు భూమి వెరశి మొత్తము ఎ. 0.13 ½ సెంట్లు భూమి పటమట గ్రామ RSR ప్రకారం "ప్రభుత్వ పోరంబోకు - ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల" గా వర్గీకరించారని పేర్కొన్నారని మరియు తదుపరి ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వకంగా గాని, స్వయముగా గాని, వారి తరపున అర్హత కలిగిన ఎవరికైనను, విజయవాడ తూర్పు మండల తహశీల్దార్ వారి ఎదుట హాజరై లిఖిత పూర్వకముగా సమర్పించమని కోరుచూ ది.28.05.2025న ఆ ప్రాంతంలో A1 నోటీసు ప్రచురించబడినదనీ, నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 15 రోజుల నిర్ణీత వ్యవధిలోపు ఎటువంటి అభ్యంతరములు వచ్చియుండలేదని తెలియజేసియున్నారనియు, కావున, కలెక్టర్ & డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, ఎన్.టి.ఆర్ జిల్లా వారు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, ఎ.పి., ఎక్టెన్షన్ సెంటర్ యొక్క శాశ్వత భవన నిర్మాణము కోసం డైరెక్టర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నై వారికి R.S.No.5/6 లో ఎ.0.06 సెంట్లు మరియు R.S.No.6/3లో ఎ.0.07 ½ సెంట్లు, వెరశి మొత్తము ఎ.0.13 ½ సెంట్ల భూమిని కేటాయించడానికి కౌన్సిల్ తీర్మానము అవసరమని కోరియున్నారు.

సదరు విషయముపై టౌన్ సర్వేయరు గారి నివేదిక ప్రకారం, సదరు భూమి సర్వే రికార్డుల ప్రకారం విజయవాడ ఈస్ట్ మండలం, పటమట నందు R.S.No.5/2 నందు ఎ. 0.06 సెంట్లు మరియు R.S.No.6/2A నందు ఎ 0.07 ½ సెంట్లు, వెరశి మొత్తము ఎ. 0.13 ½ సెంట్ల భూమిగా మరియు సర్వే నెంబర్లు 5/2 మరియు 6/2A RSR దాఖలా “గవర్నమెంట్ పోరంబోకు-పాలిటెక్నిక్ కాలేజి" గా నమోదు కాబడియున్నదని తెలియజేసియున్నారు.

కావున, టౌన్ సర్వే రికార్డుల ప్రకారం విజయవాడ ఈస్ట్ మండలం, పటమట నందు R.S.No.5/2 నందు ఎ. 0.06 సెంట్లు మరియు R.S.No.6/2A నందు ఎ. 0.07 ½ సెంట్లు, వెరశి మొత్తము ఎ.0.13 ½ సెంట్ల భూమి పటమట గ్రామ RSR ప్రకారం “గవర్నమెంట్ పోరంబోకు-పాలిటెక్నిక్ కాలేజి" గా గల భూమిని డైరెక్టర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నై వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్, ఎ.పి., ఎక్టెన్షన్ కౌంటర్ శాశ్వత భవన నిర్మాణము కొరకు కేటాయించుటకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(ఆర్. సి. జి1 -115362/2025 E.No.101045)

157/313- ప్రభుత్వం వారు Lr. నెం. K-16011/7/2023-AMRUT 2.0 of MoHUA, అమృత్ డివిజన్ ప్రభుత్వం, భారతదేశం, Dt.06-11-2023 ద్వారా రూ.30.00 కోట్ల మొత్తాన్ని విడుదల చేసి యున్నారు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (VMC) కోసం అమృత్ 2.0 యొక్క సంస్కరణ ప్రోత్సాహక భాగం కింద (ముప్పై కోట్లు) క్రింద పేర్కొన్న మైలురాళ్లను సాధించడంపై:

| ULB | మైల్‌స్టోన్ అచీవ్‌మెంట్‌పై ప్రోత్సాహకం మొత్తం | | |
|---|---|---|---|
| | మైలురాయి-I<br>85% కంటే ఎక్కువ నీటి సరఫరా కవరేజీ | మైలురాయి-II<br>60% లేదా అంతకంటే ఎక్కువ మురుగునీటి కవరేజీ | మొత్తం ప్రోత్సాహకం |
| విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (VMC) | రూ.15.00 కోట్లు | రూ.15.00 కోట్లు | రూ.30.00 కోట్లు |

నిర్దేశించిన మార్గ దర్శకాల ప్రకారము ఈ క్రింది ప్రాజెక్ట్‌లను చేపట్టడానికి మాత్రమే ఉపయోగించవలసియున్నది :

1. డ్రోన్ ఆధారిత సర్వే / ఇతర తాజా సాంకేతికతల ద్వారా ఆస్తి పన్ను మ్యాపింగ్.
2. పట్టణ వరద నివారణతో సహా డ్రైనేజీ ప్రణాళిక & నీటి సంరక్షణ చర్యలు.
3. నాన్-రెవెన్యూ వాటర్‌లో తగ్గింపు (స్మార్ట్ ఎలిమెంట్స్ పరిచయం)
4. మెకనైజ్డ్ మురుగునీరు / సెప్టేజ్ క్లీనింగ్.
5. బహిరంగ ప్రదేశాల్లో త్రాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయుట.

పై మార్గదర్శకములను అనుసరించి ఈ క్రింది ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

| S. No | Component | Name of the work | Estimate Amount Rs.in lakhs |
|---|---|---|---|
| | | **CIRCLE -1** | |
| 1 | Drainage Planning & Water Conversation measures including urban flood prevention. | Construction of Storm Water Drain in Iron Yard in 43rd Division | 180.00 |
| 2 | | Construction of Storm Water Drain along bye pass road north side in 43rd Division | 185.00 |
| 3 | | Construction of Storm water drain from Panja Centre to Nizam Gate in 54th Division | 200.00 |
| 4 | | Construction of Storm Water Drain from Vinayaka Temple in Andaman Brahmaiah Road to Parthasarathi Road, in division 39, Circle-1 area. | 135.00 |
| | | **Sub Total** | **700.00** |
| | | **CIRCLE -2** | |
| 5 | Drainage Planning & Water Conversation measures including urban flood prevention. | Construction of RCC Drain & Culverts to Rajeev Nagar Katta Road, Radha Nagar to Kandrika (HT Lines Road) and UDA Colony main road from Ranga Bomma Road to Kanyaka Parameswari temple at Kandrika in 63rd & 64th Divisions. | 700.00 |
| | | **Sub Total** | **700.00** |
| | | **CIRCLE -3** | |
| 6 | Drainage Planning & Water Conversation measures including urban flood prevention. | Construction of Panta Kalava storm water drain From Ballem Vari Veedhi via Bayina Bapuji road in 3rd Division | 700.00 |
| | | **Sub Total** | **700.00** |
| | | **Vehicle Depot & PD-II** | |
| 7 | Mechanized Sewage / Septage Cleaning | Supply & Delivery of 2Nos of 8KL capacity Suction Cum Jetting Machine to Circle - I area in Vijayawada Municipal Corporation | 166.60 |
| 8 | | Supply & Delivery of 2Nos of 8KL capacity Suction Cum Jetting Machine to Circle - II area in Vijayawada Municipal Corporation | 166.60 |
| 9 | | Supply & Delivery of 2Nos of 8KL capacity Suction Cum Jetting Machine to Circle - III area in Vijayawada Municipal Corporation | 166.60 |
| 10 | | Supply, Delivery and Fixing of Stationary De-Silting Machines for Removing silt From Drainage Pumping Station with 3 Months Maintenance in Circle-1 area. | 29.14 |
| 11 | | Supply, Delivery and Fixing of Stationary De-Silting Machines for Removing silt From Drainage Pumping Station with 3 Months Maintenance in Circle-2 area. | 65.55 |
| 12 | | Supply, Delivery and Fixing of De-Silting Machines for Removing silt From Drainage Pumping Station with 3 Months Maintenance in Circle-3 area. | 65.55 |

| | | | |
|---|---|---|---|
| 13 | Drainage Planning & Water Conversation measures including urban flood prevention. | Manufacture, supply, delivery and fixing of Mechanical Coarse Screens for Pumping Stations at **12 Locations** (Krishnalanka, Veterinary Colony, Srinivasa Nagar Bank Colony, Nagarjuna Nagar, Y.V Rao Hospital Road, Ramalingeswara Nagar, Vijaya Nagar Colony, Vambay Colony, Kanaka Durga Nagar, Rajiv Nagar, Seetharam Puram and HB Colony) in Circle-I, II & III area of Vijayawada Municipal Corporation. | 240.00 |
| | | **Grand Total** | **3000.04** |
| | | **Say** | **30.00 Cr.** |

దీనికి సంబంధించి, పై ప్రతిపాదనలు CR.No.MC/2024-2025/420, dt.29.11.2024 నందు కౌన్సిల్ వారు ఆమోదము తెలిపియున్నారు. తదుపరి ప్రస్తుతము ఏర్పడిన అధిక వర్షాల వలన మాచవరం డౌన్ ఏరియా, పుల్లేటి కట్ట డ్రైన్ మరియు పాలి క్లినిక్ రోడ్ పరిసర ప్రాంతములు ముంపుకు గురి అగుచున్నందున పై ప్రతిపాదనల బదులు ఈ క్రింది తెలిపిన Strom Water Drain పనులు అత్యవసరముగా చేపట్టవలసి యున్నది. కావున CR.No.MC/2024-2025/420, dt.29.11.2024 నందు సర్కిల్-3 పరిధిలో ప్రతిపాదించి ఆమోదము పొందిన పనులకు బదులు ఈ క్రింది తెలిపిన పనులు చేపట్టుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది.

| S. No. | Component | Name of the work | Estimate Amount Rs.in lakhs |
|---|---|---|---|
| | | **CIRCLE -III** | |
| 1 | Drainage Planning & Water Conversation measures including urban flood prevention. | Construction of Storm water Drain and Cross Culverts opposite Machavaram Burial Ground on Eluru road | 306.00 |
| 2 | | Construction of Strom Water Drain and rectangular Manhole chambers in Bethlehem Nagar area in 2nd Division | 120.00 |
| 3 | | Providing RCC Precast Box Culvert at Sweet Magic to Donka road across Bandar Road | 52.00 |
| 4 | | Construction of Strom Water Drain from Polyclinic Road to Bandar Canal along Benz circle & Chandramoulipuram area and construction of cross culverts in 8,9&19 Divisions | 222.00 |
| | | **Sub Total** | **700.00** |

**(Rc.CE-119179/2024)**

158/314- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు, వారి ప్రొసీడింగ్స్ Roc.No.1175034/2020-Q2, తేది:18-12-2020 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు 15వ ఆర్థిక సంఘం నిధులు 2020-21 సం.నకు 1st Installment (Water & SWM) నకు రూ.31,00,00,000/- మరియు Roc.No.1175034/2020-Q2-2, తేది:05-05-2021 ద్వారా 15వ ఆర్థిక సంఘం నిధులు 2020-21 సం.నకు 2nd Instalment (SWM/Sanitation) నకు గాను రూ.31,00,00,000/- వెరసి మొత్తము రూ.62,00,00,000/- కేటాయించినారు. సదరు నిధులతో నీటి సరఫరాకు మరియు Solid Waste Management/Sanitation s సంబంధించిన పనులను మాత్రమే అనగా Garbage Transfer Stations నిర్మాణమునకు సంబంధించిన పనులు మొదలగునవి చేపట్టవలసినదిగా తెలియచేసినారు. దీనికి అనుగుణముగా కౌన్సిల్ వారి ఆమోదముతో 59 పనులను రూ.62,00,00,000/- తో చేపట్టుట జరిగినది.

అందుపై చేపట్టిన పనులలో, కొన్ని పనుల యొక్క అంచనా విలువ site condition ను బట్టి తరుగుట జరిగినది (40 No.) మరియు పెరిగిన GST విలువని బట్టి, DMF Seigniorage charges, టెండర్ ప్రీమియం, మారిన SoR ను అనుసరించి అంచనా విలువ పెరుగుట జరిగినది. (6 No.) ఈ కారణమున ప్రతిపాదించిన పనులకు Revised Annuval Development

plan (RADP) ను పరిపాలన ఆమోదము కొరకు ఇంజనీర్-ఇన్-చీఫ్ (ENC), ప్రజారోగ్య శాఖ వారి ద్వారా C&DMA కు సమర్పించవలసి యున్నది.

ఈ పెరిగిన మరియు తరిగిన పనుల సంఖ్య మరియు అంచనా విలువలు ఈ క్రింది విధముగా తెలియచేయుట మైనది.

. మొత్తము పనుల సంఖ్య – 59 నెం.
. కేటాయించిన మొత్తము విలువ - (రూ.6200.00 లక్షలు)
. పెరిగిన / అదనపు కర్చు పనులు - 6 నెం. కు మొత్తము (రూ.453.79 లక్షలు)
. తరిగిన/ ఆదా వచ్చిన పనులు - 40 నెం. కు మొత్తము (రూ.162.66 లక్షలు)
. 15వ ఆర్థిక సంఘం నుండి చెల్లించవలసిన - 6 నెం. కు మొత్తము (రూ.155.08 లక్షలు)
. జనరల్ ఫండ్స్ నుండి చెల్లించవలసిన - 4 నెం. కు మొత్తము (రూ.298.71 లక్షలు)

పై తెలిపిన రూ.298.71 లక్షలను నగర పాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి చెల్లించుటకు గాను 4 నెం. వర్క్ లకు విడి విడిగా కౌన్సిల్ వారి ఆమోదము తీసుకొనుట జరిగినది. మిగిలిన 2 నెం. వర్క్ లకు మరియు పేర్కొనబడిన 4 నెం. వర్క్ లకు గాను అయిన అదనపు ఖర్చుల మొత్తము రూ.155.08 లక్షలను 15వ ఆర్థిక సంఘం ఆదా నిధుల నుండి చెల్లించుటకు ప్రతిపాదించటమైనది ఆరు వర్క్ ల వివరములను ఈ క్రింది పట్టికలో సూచించటమైనది.

| S. No. | Name of the Work | As per Administrative Sanction | Originally Estimated Cost Sanctioned | Value of Work done as per execution | Excess Amount | Excess Amount to be met from | | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | 15th FCG | General Funds | |
| 1 | Construction of 1500 KL ELSR at Lorry Stand in 40th Division of West Constituency. Rc.E6-113939/2021 | 330.00<br>S.No.1 | 330.00 | 365 | 35.00 | 0.00 | 35.00 | Work completed and Final bill Submitted, RADP to be taken as Council is competent up to Rs.2.00Cr, DMF & Seigniorage charges as per Govt. orders. **Rs.35.00 Lakhs approved from General Funds CR No.616/2024-25, Dt.25.03.2025.** |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 2 | Providing 400mm Dia DI K9 Pumping main from Gangireddhula Dibba PadavalaRevu Jn to proposed 1500KL ELSR GVR Nagar area (About 2.80KM) (Rc.E11-102203/2022) | 329.00<br>S.No.45 | 329.00 | 389.14 | 60.14 | 60.14 | 0.00 | Tender premium excess quoted 4.99%, GST change from 12% to 18%. Price Adjustment, DMF as per Govt. orders. |
| 3 | Providing 400mm Dia DI K9 Pumping main to the proposed 1500KL ELSR for Nandamuri Nagar extension area (about 3.00KM). (Rc.E11-102204/2022.) | 361.00<br>S.No.47 | 361.00 | 406.98 | 45.98 | 45.98 | 0.00 | Tender premium excess quoted 4.99%, GST change from 12% to 18%. Price Adjustment, DMF as per Govt. orders. |
| 4 | Construction of 1500KL capacity ELSR for improvement of Water Supply in Nandamuri Nagar extension area in 58th Division. Rc.E11-101779/2022 | 330.00<br>S.No.46 | 330.00 | 470 | 140 | 4.78 | 135.22 | Revised SOR & Tender premium excess quoted 4.38%, Design change, DMF as per Govt. orders. **Rs.135.22 Lakhs approved from General Funds CR No.420/2023-24, Dt.31.10.2023.** |
| 5 | Construction of 1500 KL capacity ELSR at GVR Nagar area for improvement of water supply in 1st division. Rc.E11-101778/2022 | 330.00<br>S.No.44 | 330.00 | 444.67 | 114.67 | 28.18 | 86.49 | Revised SOR & Tender premium excess quoted 4.38%, GST change from 12% to 18%. Exceeding of Gravel quantity. DMF as per Govt. orders. **Rs.86.49 Lakhs approved from General Funds CR No.284/2022-23, Dt.31.10.2022.** |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 6 | Construction of 1500 KL capacity ELSR at Ramalingeswara Nagar, Opp new STP and pumping main and distribution pipelines in 15th division in work division-III area. EE3-117141/21 | 400.00<br>S.No.38 | 400.00 | 458.00 | 58.00 | 16.00 | 42.00 | Excess amount due to increase of GST hike from 12% to 18% and Tender excess quoted premium %, DMF & Seigniorage charges as per Govt. orders. Rs.42.00 Lakhs approved from General Funds **CR No.284/2023-24 dated 31.07.2023.** |
| | **TOTAL** | **2080.00** | **2080.00** | **2533.79** | **453.79** | **155.08** | **298.71** | |

**ABSTRACT**

| Total No. of Works | Amount Rs. in Lakhs | No. of Works with Excess Amount | Amount Rs. in Lakhs | No. of Works with Savings Amount | Amount Rs. in Lakhs | Excess Amount to be met from General Funds | | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | 15th FCG | General Funds | |
| 59 | 6200.00 | 6 | 453.79 | 40 | 162.66 | 155.08 | 298.71 | Total No. of Works Unaltered - 13 Nos. – Rs.2433.00 Lakhs.<br><br>Revised SOR, Tender premium, GST Hike, DMF & Seignorage charges as per Govt. orders. |

మొత్తము 59 నెం. పనుల యొక్క పెరిగిన మరియు తరిగిన పనుల మరియు అంచనా విలువల జాబితాను జతపరచడమైనది.

ఇందు పై తెలిపిన ప్రతిపాదనను రూ.298.71 లక్షలను నగర పాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి చెల్లించుటకు గాను మరియు మిగిలిన మొత్తము రూ.155.08 లక్షలను 15వ ఆర్థిక సంఘం ఆదాయ నిధుల నుండి చెల్లించుటకు RADP ని పరిపాలన ఆమోదము కొరకు C&DMA వారికి ENC (PH) ద్వారా పంపు నిమిత్తము తయారు చేసిన కౌన్సిల్ వారి ప్రియాంబుల్ ను ఆమోదము కొరకు వుంచడమైనది.

**(Rc.CE-112173/2021)**

159/315- వాతావరణములోని గాలి నాణ్యతా ప్రమాణములు పెంపొందించుటకు 15వ ఆర్థిక సంఘము నిధులు (Air Quality Grant) 2022-23 సంవత్సరమునకు గాను విజయవాడ నగర పాలక సంస్థ వారికి రూ.24.00 కోట్లు Ministry of Finance and Department of Expenditure, Government of India వారి ద్వారా నిధులను మంజూరు చేసినారు. తరువాత Finance Department, Government of Andhra Pradesh వారి లేఖ నందు నెం.FINO1-COOROMISC/23/2020-CASPS-FC (1149178), dt.06-01-2023 మరియు Finance Commission Division, DoE, MoF, Govt., of India వారి ULB విడుదల order Do. No.73/2022-23, dt:27-12-2022 ద్వారా రూ.24.00 కోట్లు విడుదల కాబడినవి.

కావున మిలియన్ ప్లస్ సిటీ అయిన విజయవాడ నగర పాలక సంస్థకు, 2022-23 నందు వాతావరణములోని గాలి నాణ్యతా ప్రమాణములు పెంపొందించుటకు 15 వ ఆర్థిక సంఘము నిధులు (Air Quality Grant) విజయవాడ నగర పాలక సంస్థ వారికి రూ.24.00 కోట్లు నిధులతో పనులు చేపట్ట వలసినదిగా తెలియజేసినారు. దానికనుగుణముగా పనులు ప్రతిపాదించి సదరు ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ఆమోదముతో (A.D.P) పరిపాలన మంజూరు తీసుకొనియున్నారు.

అందుపై చేపట్టిన పనులలో, కొన్ని పనుల యొక్క అంచనా విలువ site condition ను బట్టి తరుగుట జరిగినది (3No.) మరియు పెరిగిన GST విలువని బట్టి, DMF Seigniorage charges, టెండర్ ప్రీమియుం, మారిన SoR ను అనుసరించి అంచనా విలువ పెరుగుట జరిగినది. (1No.) ఈ కారణమున ప్రతిపాదించిన పనులకు Revised Annual Development plan (RADP) ను పరిపాలన ఆమోదము కొరకు ఇంజనీర్-ఇన్-చీఫ్ (ENC), ప్రజారోగ్య శాఖ వారి ద్వారా C&DMA కు సమర్పించవలసి యున్నది.

ఈ పెరిగిన మరియు తరిగిన పనుల సంఖ్య మరియు అంచనా విలువలు ఈ క్రింది విధముగా తెలియచేయుట మైనది.

. మొత్తము పనుల సంఖ్య – 16 నెం.
. కేటాయించిన మొత్తము విలువ - (రూ.2400.00 లక్షలు)
. పెరిగిన / అదనపు ఖర్చు పనులు - 1 నెం. కు మొత్తము (రూ.46.00 లక్షలు)
. తరిగిన/ ఆదా వచ్చిన పనులు - 3 నెం. కు మొత్తము (రూ.118.41 లక్షలు)
. 15వ ఆర్థిక సంఘం నుండి చెల్లించవలసిన - 1నెం. కు మొత్తము (రూ.46.00 లక్షలు)
. కొత్తగా ప్రతిపాదించిన పనుల ఆదా మొత్తము - 1 నెం. కు మొత్తము (రూ.72.41 లక్షలు)

పై తెలిపిన ప్రతిపాదించబడిన పనుల వివరములను ఈ క్రింది పట్టికలో సూచించటమైనది.

| S. No. | Name of the Work | As per Administrative Sanction | Originally Estimated Cost Sanctioned | Value of Work done as per execution | Excess Amount | Savings Amount | Excess Amount to be met from 15th FC Grant Funds | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Providing BT with hot mix process and paver blocks to Venkateswara foundry road in 41st division. Rc.E6-116233/2023 | 305.00 S.No.1 | 305.00 | 351.00 | 46.00 | 0.00 | 46.00 | Work completed final bill to be submitted, Excess due to DMF & Seigniorage Charges as per Govt. orders |
| **New Proposal** | | | | | | | | |
| 2 | Providing End to End Road with Shoulders and Center Divider to HT Line Road from APIIC Colony Masjid to Guru Nanak Colony Main Road in Works Division III area. | 0.00 | 72.41 | 0.00 | 0.00 | 0.00 | 72.41 | The HT line road site dispute from Masjid to Guru Nanak Road is cleared. Hence, it is required to develop the road to continue to ply the traffic. |
| | **Total** | **305.00** | **305.00** | **351.00** | **46.00** | **0.00** | **118.41** | |

మొత్తము 16 నెం. పనుల యొక్క పెరిగిన మరియు తరిగిన పనుల అంచనా విలువల జాబితాను జతపరచడమైనది.

ఇందు పై తెలిపిన ప్రతిపాదన అనగా అధికముగా ఖర్చు అయిన పనుల యొక్క బిల్లులను మిగులు ఆదా మొత్తము నుండి చెల్లించుటకు మరియు అదనముగా కొత్త పనిని రూ.72.41 లక్షలతో చేపట్టుటకుగాను RADP ని పరిపాలన ఆమోదము కొరకు C&DMA వారికి ENC (PH) ద్వారా పంపు నిమిత్తము తయారు చేసిన కౌన్సిల్ వారి ప్రియాంబుల్ ను ఆమోదము కొరకు వుంచడమైనది.
**(Rc.CE-101682/2025)**

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**తేది: 08-10-2025 బుధవారం ఉదయం గం.10-30 ని.లకు**
**జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు**
**తీర్మానములు**

**సభ్యుల హాజరు**

| | | | |
|---|---|---|---|
| 1) | **శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,** మేయరు మరియు సభాధ్యక్షులు. | 29) | శ్రీ చన్నగిరి రామమోహన రావు |
| 2) | **శ్రీమతి బెల్లం దుర్గ,** డిప్యూటీ మేయరు . | 30) | శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి |
| 3) | **శ్రీమతి అవుతు శ్రీశైలజ,** డిప్యూటీ మేయరు. | 31) | శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల |
| 4) | శ్రీమతి ఉద్ధంటి సునీత | 32) | శ్రీమతి బలసాని మణిమ్మ |
| 5) | శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి | 33) | శ్రీమతి షేక్ రహమతున్నీసా |
| 6) | కుమారి భీమిశెట్టి ప్రవల్లిక | 34) | శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి |
| 7) | శ్రీ కలపాల అంబేద్కర్ | 35) | శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్ |
| 8) | శ్రీ వియ్యపు అమర్ నాథ్ | 36) | శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి |
| 9) | శ్రీమతి మెరకనపల్లి మాధురి | 37) | శ్రీమతి మైలవరపు రత్నకుమారి |
| 10) | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి | 38) | శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య |
| 11) | శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ | 39) | శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి |
| 12) | శ్రీమతి దేవినేని అపర్ణ | 40) | శ్రీ బుల్లా విజయ కుమార్ |
| 13) | శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్ | 41) | శ్రీ బోయి సత్యబాబు |
| 14) | శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ | 42) | శ్రీ మరుపిళ్ళ రాజేష్ |
| 15) | శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక | 43) | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు |
| 16) | శ్రీ తంగిరాల రామిరెడ్డి | 44) | శ్రీ మహదేవు అప్పాజీ రావు |
| 17) | శ్రీ వెంకట సత్యనారాయణ | 45) | శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్రరావు |
| 18) | శ్రీమతి మొహమ్మద్ రెహానా నాహిద్ | 46) | శ్రీమతి ఇసరపు దేవి |
| 19) | శ్రీ అడపా శేషగిరి | 47) | శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా |
| 20) | శ్రీ తాటిపర్తి కొండారెడ్డి | 48) | శ్రీమతి ఉమ్మడి రమాదేవి |
| 21) | శ్రీ నెలిబండ్ల బాలస్వామి | 49) | శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి |
| 22) | శ్రీమతి కుక్కల అనిత | 50) | శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ |
| 23) | శ్రీమతి బంకా శకుంతలాదేవి | 51) | శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ |
| 24) | శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి | | |
| 25) | శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి | | **కో-ఆప్టెడ్ సభ్యులు:** |
| 26) | శ్రీమతి వీరమాచనేని లలిత | 1) | శ్రీ నందెపు జగదీష్ |
| 27) | శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానా రెడ్డి | 2) | శ్రీ ముసునూరు సుబ్బారావు |
| 28) | శ్రీమతి పెనుమత్స శిరీష | 3) | శ్రీ సయ్యద్ అలీమ్ |

**సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.**

**సంతాప తీర్మానములు:**

1. 1999-2004 పదవీ కాలములో విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులుగా ఎన్నికై నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం శ్రమించిన వ్యక్తి మరియు సినీ హాస్యనటులు గౌ. శ్రీ కోటా శ్రీనివాసరావు ది.13-07-2025 తేదిన మరణించినారు. భారతీయ జనతా పార్టీ తరుపున శాసన సభ్యులుగా నగరాభివృద్ధికి మరియు నియోజకవర్గ ప్రజలకు విశేష సేవలు అందించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతూ మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ కౌన్సిల్ సమావేశము ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

2. 1987-1992 పదవీ కాలములో 47వ డివిజన్ కార్పొరేటర్ గా డివిజన్ అభివృద్ధికి మరియు ప్రజలకు విశేష సేవలు అందించిన శ్రీ మాలకొండయ్య పాముల, ది.22-08-2025వ తేదీన మరణించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతూ మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ కౌన్సిల్ సమావేశము ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

**<u>తీర్మానములు :</u>**

| క్రమ సంఖ్య | తీర్మానము నెం. | తీ ర్మా న ము |
|---|---|---|
| 1 | 157 | ధృవపరచడమైనది. |
| 2 | 158 | ప్రశ్నలు – జవాబులు. |
| 3 | 159 | ఆఫీసు సూచనను తిరస్కరించడమైనది. |
| 4 | 160 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 5 | 161 | ప్రజలకు భారం అవుతుంది, కావున తిరస్కరించడమైనది. |
| 6 | 162 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 7 | 163 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 8 | 164 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 9 | 165 | జి.ఓ రికార్డు చేయడమైనది. |
| 10 | 166 | ర్యాటిఫై చేయడమైనది. |
| 11 | 167 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 12 | 168 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 13 | 169 | ర్యాటిఫై చేయడమైనది. |
| 14 | 170 | ర్యాటిఫై చేయడమైనది. |
| 15 | 171 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 16 | 172 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 17 | 173 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 18 | 174 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది.<br>పై తీర్మానము పై శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబర్ మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్, శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, శ్రీమతి వీరమాచనేని లలిత, శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్, శ్రీ చన్నగిరి రామమోహనరావు మరియు శ్రీమతి దేవినేని అపర్ణ గార్లు తమ "డిసెంట్ నోట్" ను ఈ క్రింది విధముగా తెలియజేసినారు:<br>గతంలో ఆమోదం కోసం పరిగణించబడిన "విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ లోని అన్ని ఇంజనీరింగ్ పనులకు 3వ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీ నియామకం" అనే ప్రతిపాదనను ఇప్పుడు కౌన్సిల్ లో రద్దు చేయడానికి టి.డి.పి. పక్షం మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాము. ఈ ప్రతిపాదన సరి అయినది కాదు. కావున, దీనిని రద్దు చేయాలని టి.డి.పి. పక్షం డిమాండ్ చేస్తుంది. అందుకు కారణం ఏమనగా, పైన పేర్కొన్న టెండర్ ను మెస్సర్స్: మంగళం కన్సల్టెంట్స్, హైదరాబాద్ కు అప్పగించారని, అయితే మా వివరణాత్మక పరిశీలనలో, ఈ క్రింది తీవ్రమైన వ్యత్యాసాలు మరియు విధానపరమైన ఉల్లంఘనలు గమనించబడ్డాయి. |

| | | |
|---|---|---|
| | | 1. **<u>చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ సమర్పించకపోవడం</u>**: 1952 చట్టం ప్రకారం చట్టబద్ధమైన అవసరాల ప్రకారం, పాల్గొనే అన్ని ఏజెన్సీలు చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ను సమర్పించాలి. అవార్డు పొందిన ఏజెన్సీ ఈ ముఖ్యమైన అవసరాన్ని పాటించడంలో విఫలమైంది.<br>2. **<u>కొనసాగుతున్న దర్యాప్తు</u>**: నకిలీ సర్టిఫికేట్ సమర్పించడం గురించి హైదరాబాద్ వాటర్ బోర్డు, మంగళం కన్సల్టెన్సీ పై చురుకైన విచారణ జరుగుతోంది, ఇది ఏజెన్సీ విశ్వసనీయత గురించి తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తుతుంది.<br>3. **<u>టెండర్ బిడ్ చెల్లుబాటు వ్యవధిలో లోపం</u>** : బిడ్ చెల్లుబాటును మొదట 90 రోజులుగా నిర్ణయించారు. అయితే, ప్రక్రియను ఖరారు చేయకుండానే 180 రోజులకు పైగా గడిచిపోయాయి, తద్వారా నిర్దేశించిన సమయపాలనలను ఉల్లంఘించిన బిడ్ చెల్లదు.<br>పైన పేర్కొన్న కీలకమైన ఉల్లంఘనల దృష్ట్యా, పారదర్శకత మరియు విధానపరమైన సమగ్రతను కాపాడుకునే ఆసక్తితో, ప్రస్తుత టెండర్ అవార్డు ను వెంటనే రద్దు చేయాలని మరియు సరైన మరియు పారదర్శకత పద్ధతిలో కొత్త టెండర్ ప్రక్రియ ను ప్రారంభించాలని, మా అభ్యంతరాలను కౌన్సిల్ లో రికార్డు చేయాలనీ పై ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని కోరుచున్నాము.<br>**పై "డిసెంట్ నోటు" ను రికార్డు చేయటమైనది.** |
| 19 | 175 | ఆఫీసు రిమార్క్కులు కోరడమైనది. |
| 20 | 176 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 21 | 177 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 22 | 178 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 23 & 26 | 179 & 182 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 24 | 180 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 25 | 181 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 27 | 183 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 28 | 184 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 29 | 185 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 30 | 186 | ప్రతిపాదన ఆమోదిస్తూ, నిర్వహణ భాద్యత కార్పొరేషన్ వారే చేపట్టే విధంగా తీర్మానించడమైనది. |
| 31 | 187 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 32 | 188 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 33 | 189 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 34 & 132 | 190 & 288 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 35 | 191 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 36 | 192 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 37, 43 & 54 | 193, 199 & 210 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 38 | 194 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 39 | 195 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 40 | 196 | లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది. |
| 41 | 197 | పోలీస్ డిపార్టుమెంటు వారికి రిఫర్ చేయడమైనది. |

| | | |
|---|---|---|
| 42 | 198 | లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది. |
| 44 | 200 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 45 | 201 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 46 | 202 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 47 | 203 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 48 | 204 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 49 | 205 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 50 | 206 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 51 | 207 | ప్రతిపాదన ఆమోదిస్తూ, నేషనల్ హైవే వారికి రిఫర్ చేయడమైనది. |
| 52 | 208 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 53 | 209 | సి.ఆర్. నెం.88, తేది: 09.08.2017 నందు ఆమోదించిన తీర్మానమును అమలుపరచవలసినదిగా తీర్మానించడమైనది. కావున, ఈ అంశముపై మరలా తీర్మానము అవసరము లేదని తెలియజేయడమైనది. |
| 55 | 211 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 56 | 212 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 57 | 213 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 58 | 214 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 59 & 149 | 215 & 305 | జి.ఓ ను రికార్డు చేస్తూ ప్రతిపాదన ఆమోదించడమైనది. మిగిలిన ఎన్.ఎం.ఆర్ లకు కూడా అమలు పరిచేలా ఆఫీస్ వారు చర్యలు తీసుకోవాలని తీర్మానించడమైనది. |
| 60 | 216 | సదరు ప్రతిపాదనను జిల్లా గ్రంధాలయ సంస్థ వారికి రిఫర్ చేయడమైనది. |
| 61 | 217 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 62 | 218 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 63 | 219 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 64 | 220 | ఆమోదిస్తూ, జి.ఓ ను రికార్డు చేయడమైనది. |
| 65 | 221 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 66 | 222 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 67 | 223 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 68 | 224 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 69 | 225 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 70 | 226 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 71 | 227 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 72 | 228 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 73 | 229 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 74 | 230 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 75 | 231 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 76 | 232 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 77 | 233 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 78 | 234 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 79 | 235 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 80 | 236 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 81 | 237 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 82 | 238 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 83 | 239 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 84 | 240 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 85 | 241 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 86 | 242 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |

| | | |
|---|---|---|
| 87 | 243 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 88 | 244 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 89 | 245 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 90 | 246 | వాయిదా వేయడమైనది. |
| 91 | 247 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 92 | 248 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 93 | 249 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 94 | 250 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 95 | 251 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 96 | 252 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 97 | 253 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 98 | 254 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 99 | 255 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 100 | 256 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 101 | 257 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 102 | 258 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 103 | 259 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 104 | 260 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 105 | 261 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 106 | 262 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 107 | 263 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 108 | 264 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 109 | 265 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 110 | 266 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 111 | 267 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 112 | 268 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 113 | 269 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 114 | 270 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 115 | 271 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 116 | 272 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 117 | 273 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 118 | 274 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 119 | 275 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 120 | 276 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 121 | 277 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 122 | 278 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 123 | 279 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 124 | 280 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 125 | 281 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| 126 | 282 | ప్రత్యేక కమిటీ తీర్మానము ఆమోదించడమైనది. |
| | | **అదనపు అంశములు (U/s.88 J)** : |
| 127 | 283 | యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలని తీర్మానించడమైనది. |
| 128 | 284 | MA&UD డిపార్టుమెంటు వారు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించడమైనది. |
| 129 | 285 | రాష్ట్ర ప్రభుత్వం వారు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించడమైనది. |

| | | |
|---|---|---|
| 130 | 286 | రాష్ట్ర ప్రభుత్వం వారు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించడమైనది. |
| 131 | 287 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 133 | 289 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 134 | 290 | లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ మరియు ట్రాఫిక్ & స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ లకు రిఫర్ చేయడమైనది. |
| 135 | 291 | లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది. |
| 136 | 292 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 137 | 293 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 138 | 294 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 139 | 295 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 140 | 296 | సత్వరమే ఎస్టేట్ సెక్షన్ పై ఒక కమిటీని వేసి అవకతవకలను పరిష్కరించాలని కమీషనర్ గారిని కోరుతూ తదుపరి కౌన్సిల్ సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 141 | 297 | గత 15 మాసములుగా జరిగిన నామినేటెడ్ వర్క్స్ పై కమిటీ వేసి నివేదికను తదుపరి కౌన్సిల్ సమావేశము నందు ఉంచవలసినదిగా కమీషనరు గారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 142 | 298 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 143 | 299 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 144 | 300 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 145 | 301 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 146 | 302 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 147 | 303 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 148 | 304 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 150 | 306 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 151 | 307 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 152 | 308 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 153 | 309 | రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది. |
| 154 | 310 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 155 | 311 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 156 | 312 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 157 | 313 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 158 | 314 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 159 | 315 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |

గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రము గం.5.00 లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.